# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 8, జులై 2023 | 16 పేజీలు




ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన

## పరిష్కారానికి కృషి చేయాలి

16లో...



రామగుండం బిఆర్ఎస్ పార్టీలో

# రాజకీయ సెగ

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో ఎన్నికల సెగ తగిలినట్లు కనిపిస్తుంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది ప్రస్తుత ఎమ్మెల్యేతోపాటు పార్టీలో టిక్కెట్ ఆశిస్తున్న ఆశావాహులు కూడా ఒక అడుగు ముందుకు వేస్తున్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తాజాగా అమెరికా తానా సభలకు పోయి వచ్చారు. ఇదే సందర్భంలో ఆయన అమెరికాలోని కొంద మంది పారిశ్రామిక వేత్తలను సంప్రదించి, రామగుండం నియోజక వర్గంలో పరిశ్రమలు స్థాపించాలని కోరారు. ఈ విషయంలో ప్రగతి ఏ మేరకు సాధించారో గానీ తన విదేశీ పర్యటన కూడా తన నియోజక వర్గంలో పరిశ్రమలు నెలకొల్పాలని తన అభిప్రాయాన్ని అక్కడి పారిశ్రామిక వేత్తలతో పాల్పంచుకోవడం గమనార్హం. గురువారం రాత్రి విదేశీ పర్యటన ముగింపు చేసుకొని వచ్చిన ఎమ్మెల్యే శుక్రవారం నుంచి తన రోజూ వారి కార్యక్రమాల్లో మునిగిపోయారు.

BHARAT RASHTRA SAMITHI

భారత రాష్ట్ర సమితి

2లో..

- విదేశీ పర్యటన, ఐటి పార్కు కోసం ఎమ్మెల్యే యత్నాలు
- విజయవంతమైన పాతపల్లి ఎల్లయ్య యాదవ్ భరోసా యాత్ర
- పాదయాత్రకు సిద్ధమవుతున్న కందుల సంధ్యారాణి
- ముందడుగు వేస్తున్న బిఆర్ఎస్ ఆశావాహులు

కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల

# వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వ పేజీలో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సమీకృత కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన సేవలు అందిస్తే ఓపి డెలివరీలు పెరుగుతాయిని ప్రభుత్వం ఆసుపత్రులపై నమ్మకం కలిగించేలా వైద్యులు పని చేయాలని అన్నారు.






## భూక్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.

2లో...

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ
- భూ సంబంధిత అంశాలపై రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్




# రామగుండం బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ సెగ







మొదటి పేజి తురువాయి..

ఇక రామగుండం అసెబ్లీ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ ఒక అడుగు ముందుకు వేశారు. గత రెండు రోజుల ముందు గోదావరిఖని పట్టణంలో భరోసా యాత్ర నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ఒక ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని పోచమ్మ గుడి దగ్గర ఆలయంలో పోచమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పోచమ్మ మైదానం నుంచి ప్రారంభమైన ప్రదర్శన శివాజీనగర్, లక్ష్మినగర్, కల్యాణ్‌నగర్, మేదరి బస్తీ నుంచి చౌరస్తాకు చేరింది. దాదాపు నాలుగైదు వందల మంది కార్యకర్తలు పాల్గొన్న ఈ ర్యాలీ పట్టణంలో సంచలనం సృష్టించింది. ఈ ర్యాలీ అంతా బిఆర్ఎస్ పార్టీ జిందాబాద్, జై కెసిఆర్, జై బిఆర్ఎస్ పార్టీ నినాదాలతో ఈ ర్యాలీ పట్టణమంతా వ్యాపించింది. దరిమిలా శాసన సభ్యుని పేరు లేకుండా బిఆర్ఎస్ పార్టీ జిందాబాద్ అనే నినాదంతో ఎల్లయ్య యాదవ్ తన ఉనికిని చాటుకున్నారు. ఇదో గమ్మత్తు అయిన నినాదంతో రాజకీయంగా ఎల్లయ్య యాదవ్ తన రాజకీయ మైలేజీని అవలీలగా సాధించుకున్నారు. ఇందులో పనిలో పనిగా యాదవ్ సామాజిక వర్గానికి చెందిన తనకు ఈసారి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించాలని కూడా అధిష్టానంను కోరారు. రామగుండం నియోజక వర్గంలో యాదవ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అత్యధికంగా ఉన్నారని తాను ప్రజలకు తెలిపారు. ఈసారి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. అసంఘటిత కార్మికులను ఐక్యం చేసి కార్మిక సంఘాలను ఏర్పాటు చేసిన చరిత్ర తనదని, పాతపల్లి ఎల్లయ్య యాదవ్ బలమైన ప్రచారం చేశారు. అంతకు ముందు నెల రోజుల ముందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కూడా నిర్వహించారు. ఈ రోజు కూడా అయిదారు వందల మంది కార్యకర్తలతో ఒక ప్రదర్శన జరిపి విజయవంతంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయన స్వతహాగా ఒక మున్సిపల్ కార్పొరేటర్ కావడం, అందులో మూడు సార్లు గెలవడం ద్వారా ప్రజలలో మంచి పేరు వచ్చింది. ఇక రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నాయకురాలు ఉన్నారు. నియోజక వర్గంలోని పాలకుర్తి జడ్పిటిసి సభ్యురాలు కందుల సంధ్యారాణి ఈ సారి పార్టీ టికెట్ కావాలని ఆశిస్తున్నారు. సంధ్యారాణి కూడా దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ నాయకురాలిగా ఉన్నారు. మేడిపల్లి–లింగాపూర్ గ్రామ సర్పంచ్‌గా రాజకీయ అరంగేట్రం చేసిన ఆమె ఎంపిపి, జడ్పిటిసి ఇలా రాజకీయ నాయకురాలిగా ఎదిగింది. ఈ సారి ఎమ్మెల్యే టికెట్ కావాలంటుంది. ఆకాశంలో సగభాగం మహిళల ఉన్నారని, ప్రతి ఇంటిలో సగం ఓట్లు మహిళలవే అని, అందులో ఈసారి తనకు పార్టీ ఆశీర్వదించాలని, తనకు ప్రతి మహిళా ఓటు వేసి ఆశీర్వదిస్తారని కందుల సంధ్యారాణి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నూటికి ముప్పై శాతం అంటున్న రాజకీయ పార్టీలు కనీసం ఒక పది సీట్లు కేటాయించిన తాను టాప్ టెన్‌లో ఉంటానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హత ఉన్న తనకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే తప్పక విజయం సాధించి, పార్టీకి వినయ, విధేయతలతో ఉంటానని అంటున్నారు. ఈ నేపథ్యంలో తానను ఒక బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహురాలిగా రామగుండం నియోజక వర్గంలో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో ఇప్పటికే ప్రతీ రోజూ చుట్టూ ముట్టడమే తాను పనిగా నడుస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే గోదావరిఖని ప్రాంతంలోని బొగ్గు గనుల ప్రాంతంలో పర్యటనతోపాటు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాభై డివిజన్లలో పాదయాత్ర చేసి మా అక్క చెల్లెళ్లను కలిసి మా అమ్మల ఆశీర్వాదం తీసుకొని పాదయాత్ర చేస్తానని, ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించి ప్రతి ఇళ్లను ఇంట్లో ఉన్న తల్లి తండ్రిని కలిసి వారితో ఆశీర్వాదం తీసుకుంటానని ఒక బృహత్తర కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు సంధ్యారాణి తెలిపారు. మొత్తం మీద రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ సెగ అందుకుంది. ఇక అందరూ ప్రచారం ముమ్మరం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# భూక్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహశీల్దార్‌లతో వీడియో సమావేశం నిర్వహించి, జీవో 58, 59, 76, 118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జీవో 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీవో 59 కింద లక్ష లోపు చెల్లించాల్సి 3689 దరఖాస్తు దారులకు సైతం నోటీసులు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. జీవో 58 కింద గతంలో 20వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని, దీన్ని రెండు రోజులో్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్‌లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ భూసంబంధిత అంశాలపై తహశీల్దార్‌లతో చర్చించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్‌లకు తెలిపారు. జిల్లాలో జీవో 59 కింద చెల్లింపులు ప్రారంభించని దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, మూడు రోజుల్లో చెల్లింపులు ప్రారంభించని పక్షంలో ప్రభుత్వం తన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటుందని ఆ నోటీసులలో తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో జీవో 58 కింద 1414 దరఖాస్తులు, జీవో 76 కింద 1893 దరఖాస్తులు, జీవో 59 ద్వారా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ బందాలు ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించి టాంటాం చేసి గ్రామాల వారీగా మున్సిపాలిటీలలో వార్డుల వారీగా క్షేత్ర స్థాయి విచారణ జరిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు నిబంధనల ప్రకారం వచ్చిన దరఖాస్తులలో అర్హులను ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీఓ కె.వీరబ్రహ్మాచారి, తహశీల్దార్లు, జిల్లా రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.



# నిమ్మపల్లిలో 144 సెక్షన్

- ఎలాంటి గొడువలు,ధర్నాలు చేయవద్దు - గుంపులు, ఇద్దరి కలిసి వెళ్లవద్దు
- రెండు రోజుల పాటు సెక్షన్ విధింపు - తహసీల్దార్ రవికాంత్

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో 144 సెక్షన్ విధించినట్లు తహసీల్దార్ రవికాంత్ పేర్కొన్నారు. నిమ్మపల్లి గ్రామ శివారులోని అంగడుల ప్రాంతంలో జై సేవాలాల్ తండాతో పాటు నిమ్మపల్లి గ్రామంలోని గిరిజనులు, దళితులతో పాటు ఇతర కులస్తులు దాదాపు వంద మంది వరకు మొక్కలను నరికివేశారు. కాగా మిగితా ప్లాంటేషన్‌ను తిరిగి నరికివేసే ప్రయత్నం చేసేందుకు జై సేవాలాల్, ఊరు తండా, నిమ్మపల్లి గ్రామస్తులు వస్తారనే, ముందస్తు చర్యల్లో భాగంగా ఈ సెక్షన్ విధించిడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు ఈ ప్రాంతంలో ఈ సెక్షన్ విధించడం జరుగుతుందనీ, గొడవలు, విధ్వంసాలు జరుగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎవరూ కూడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, ఉల్లంఘించిన చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రవికాంత్ హెచ్చరించారు.

## హన్మకొండలో నేడు జరిగే ప్రధాని మోడీ సభకు తరలిరండి

- 6వేల కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులు కరీంనగర్, వరంగల్ జిల్లాలకు ఎంతో దోహదపడతాయి
- మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తున్నారని, తదనంతరం హనుమకొండ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఉదయం 11:30కు జరిగే విజయ సంకల్ప సభ బీజేపీ శ్రేణులు అందరూ రావాలని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ విజయ సంకల్ప సభ సందర్భంగా శుక్రవారం మానకొండూరు నియోజకవర్గ ముఖ్యనేతలతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తలపెట్టిన దాదాపు 6వేల కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధాని మోడీ శుక్రవారం వస్తున్నారని తెలిపారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులతో కరీంనగర్, వరంగల్ జిల్లాలు అన్ని విధాల ఎంతో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధాని మోడీ సభకు మానకొండూరు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గడ్డం నాగరాజు, ఓరేం జయచందర్, మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, ఏనుగుల అనిల్, ఎంపీటీసీ సభ్యులు భాస్కరచారి, గుర్రాల వెంకట్‌రెడ్డి, దీటి రాజు, జిల్లా అధికార ప్రతినిధులు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్‌చంద్ర, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, వంగాల ఆంజనేయులు, దాసారపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ అనర్హతపై స్టే కోసం వేసిన పిటీషన్‌ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో కావాలని అధికారాన్ని ఉపయోగించుకొని బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను ఇందిరా చౌక్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం లక్షల కోట్లు లాభం చేస్తున్నదాన్ని పార్లమెంటులో రాహుల్‌గాంధీ నిలదీస్తే సమాధానం చెప్పకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల నుండి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక మోడీ ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతుందని నరేందర్‌రెడ్డి అన్నారు. ఎవరెన్ని కుట్రుల చేసిన రాబోయేది కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అని తగిన మూల్యం చెల్లించ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్‌నాయక్, ఎండి.తాజ్, సమద్ నవాబ్ శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, బత్తినీ చంద్రయ్య గౌడ్, గడ్డం విలాస్‌రెడ్డి, దన్న సింగ్, ఎండి.చాంద్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, ముక్క భాస్కర్, పోరండ్ల రమేష్, దండి రవీందర్, షేక్ శేహెన్ష, నెహాల్ అహ్మద్, సలిమొద్దిన్, సిరాజొద్దిన్, రాజ్‌కుమార్, తమ్మడి ఎజ్రా, ముల్కల యొన, బషీర్, కమల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలు

మొదటి పేజి తురువాయి..

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు గర్భిణీలకు స్టారింగ్ నుంచి ఎండింగ్ వరకు అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు వీలుగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వేములవాడ ఆసుపత్రులలో పిఆర్వో వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దిని వల్ల సర్వీస్ డెలివరిలో నాణ్యత వేగం పేరుగుతందున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని అన్నారు.ఈ సమాశంలో జిల్లా వైద్యధికారి సుమాన్‌మోహన్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ మురళిదర్, ప్రోగ్రాం ఆధికారి మహేష్, ఆర్ఎంఒ సంతోష్, సంతోష్, నర్సింగ్ కాలెజి విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రామగుండంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపాలన్నదే నా తపన

## - యువతకు ఉపాధి కోసం ఐటి పార్కు - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో రామగుండంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలన్నదే నా తపనని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ సహకారంతో రామగుండం నియోజక వర్గంలో గతంలో కన్నా గణనీయమైన అభివృద్ధి సాధించామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వంటివి సాధించుకోవడం జరిగిందని అన్నారు. రామగుండం నవ నిర్మాణ సభకు హాజరైన మంత్రి కెటిఆర్ ప్రోత్సాహంతో రామగుండంలో ఐటి పార్కు ఏర్పాటు చేయాలనే తలంపుతో అమెరికాలో ఐటి పారిశ్రామిక వేత్తలతో బేటీ కావడానికి డల్లాస్ వెళ్లడం జరిగిందని, తన మూడు రోజుల పర్యటనలో ఎంతో మంది ఐటి శాఖ సంస్థల వ్యవస్థాపకులను, సాంకేతిక



నిపుణులను, ప్రవాస భారతీయులను కలవడం జరిగిందని అన్నారు. వారి సహకారంతో రామగుండంలో ఎన్ఆర్ఐ డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసి, ఇక్కడి నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉద్యోగ, ఉపాధి కోసం త్వరలోనే ఈ ప్రాంతంలో ఐటి పార్కు, ఇండస్ట్రీయల్ పార్కు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ దశాబ్ద కాలంలో రామగుండం నియోజక వర్గంలో జరిగిన ప్రగతిని గ్రామ, గ్రామాన, ప్రతి డివిజన్‌లో, ప్రతి ఇంటికి, ప్రతి పౌరునికి తెలియజేసే విధంగా ఈ నెల 13 నుంచి రామగుండం దశాబ్ధి ప్రగతి ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నామని తెలిపారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి డివిజన్‌లో ఎంతో అభివృద్ధి జరిగిందని, తాను, తన ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూనే ఇంకా చేయాల్సిన పనులకు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ సాగంటి శంకర్, బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, నడిపల్లి అమరేందర్ రావు, అడ్డాల రామస్వామి, తిరుపతి నాయక్, పర్లపల్లి రవి, వంగ శ్రీనివాస్ గౌడ్, జాహిద్ పాషా, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్, మేడి సదయ్య, అమరేందర్, జెవి రాజు, దాసరి ఎల్లయ్య, పిల్లి రమేష్, తోకల రమేష్ తదితరులున్నారు.

# ఈటలకు బిజెపి నేతల ఘన సన్మానం...





జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా నియామకమై తొలిసారిగా హుజురాబాద్‌కు వచ్చిన మాజీ మం త్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతానికి చెందిన బిజెపి సీనియర్ నేతలు కలుసుకుని ఘనంగా శాలువాలతో సన్మానించారు. బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు ఈటలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ తన నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విజయం మనదేనని ఈటల రాజేందర్ పార్టీ నేతలకు భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలు విసిగి వేసారి పోయారని, దోపిడిని ప్రజలు సహించలేకపోతున్నారని ఈటల వాపోయారు. నియోజకవర్గంలో నేతలు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో కలిమిడిగా ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకోవాలని ఈటల బిజెపి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పొనగంటి శంకరయ్య, గాండ్ల సంపత్, వొడ్నాల చంద్రిక, పొనగంటి రవికుమార్, ఆకుల కిషన్, ఉడుగుల మహేందర్, ఆకుల పోచయ్య, పొనగంటి ప్రశాంత్, తాటికంటి మల్లేష్, మురికి మహేందర్‌లతో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు ఈటలను సన్మానించిన వారిలో ఉన్నారు.



### వరంగల్ సభకు తరలిరండి.. ఈటల పిలుపు...

భారత ప్రధాని నరేంద్రమోడి వరంగల్‌లో శనివారం అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బిజెపి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో సభకు తరలివచ్చే విధంగా నాయకులు చర్యలు తీసుకోవాలని ఈటల దిశ నిర్ధేశం చేసారు.

# బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లలో 50శాతం సీట్లు ఇవ్వాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లలో 50 శాతం సీట్లు ఇవ్వాలని బిసి బలగం కళామండలి కో కన్వీనర్ జటంగి వెంకటనర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌రోడ్డులోని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదయ్య నివాసంలో బిసి బలగం కళామండలి గోడపత్రికలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. బిసిలకు బిసిబంధు రూ.5లక్షలు ఇవ్వాలని, గొర్రెల పథకం వాటాధనం లేకుండా రూ.2లక్షలు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్‌లకు పెన్షన్ ఇవ్వాలన్నారు. బిసిల కులగణన జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి వెంకటేశ్వర్లు, ఎన్ జనార్ధన్, అల్లి వేణు, సల్ల సైదులు తదిరులు ఉన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి శుక్రవారంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు దుండ్ర మధూకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ముత్తారం మండల మాజీ ఓబిసి అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, నాయకులు పర్ష ఓదెలు, అశోక్ చారి, మూగ రజిత రవి తదితరులున్నారు.

# సింగల్ విండో వైస్ చైర్మన్‌కు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, శుక్రవారం ఓడేడు మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్, శ్రీపతి జగన్, మడిగ సదానందం, ఎన్‌రెడ్డి సత్యనారాయణ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మక్కాన్‌సింగ్‌ను రామగుండం అభ్యర్థిగా ఆశీర్వదించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ సారి రానున్న ఎన్నికల్లో రామగుండం అభ్యర్థిగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదరించి, ఆశీర్వదించాలని కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కోరారు. గోదావరిఖనిలోని పలు డివిజన్లలో శుక్రవారం ఆమె డోర్ టూ డోర్ తిరుగుతూ ప్రజలు కలుసుకున్నారు. రామగుండం అభివృద్ధి చెందాలన్న, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్న ఈ సారి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఎమ్మెల్యేగా గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ, రానున్న ఎన్నికల్లో మక్కాన్‌సింగ్‌కు ఓటు వేయాలని కోరారు.

# ఈ నెల 13న జిల్లా సదస్సు నిర్వహించాలని తీర్మాణం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం గోదావరిఖనిలోని హెచ్‌ఎంఎస్ సెంట్రల్ ఆఫీస్‌లో అన్ని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ పోరాట సమితి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ కార్మిక సంఘం హిందూ మజ్దూర్ సభ (హెచ్‌ఎంఎస్) జిల్లా అధ్యక్షులు తోట వేణు అధ్యక్షత వహించారు. ఈ నెల 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఒక జిల్లా సదస్సు నిర్వహించాలని ఐక్య తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో వివిధ జాతీయ కార్మిక సంఘాల నాయకులు కదారి సునీల్, ఎర్రవెల్లి ముత్యం రావు, వడ్డెపల్లి దాస్, వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, విశ్వనాథ్, దావు రమేష్, మద్దెల శ్రీనివాస్, రాజ్‌కుమార్, ప్రభాకర్ తదితరులున్నారు.

# ఘనంగా బోనాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల గ్రౌండ్ ప్రాంతంలోని శ్రీదుర్గా దేవాలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించే బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివశక్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాల నడుమ ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, కౌన్సిలర్ పెండెం గణేష్, పట్టణాధ్యక్షుడు టీవి.శేఖర్, నాయకులు మానం ప్రసాద్‌లు పాల్గొని పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## సీయం సహాయ నిధి చెక్కులు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటూ మండలంలోని వలు గ్రామాలకు చెందిన పలువురికి సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి శుక్రవారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన తెద్ద నారాయణ రూ. 25వేలు, మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన సాయిల్ల గంగజలకు రూ. 56వేలు, తోట అమృతకు రూ. 22వేల 5వందల విలువ గల సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, ఎంపీటీసీ జిల్లా లక్ష్మీ, నాయకులు రఫీ, వేణుగోపాల్, ఆదిరెడ్డి, వసంతనరేందర్, జీవన్‌రెడ్డి, శంకర్, గంగాధర్, ఇర్ఫాన్, లక్ష్మీనర్సయ్య, శేఖర్, గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త




ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన మాస్ట్రో కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చారు. ఎంపీసీ విభాగంలో శ్రీనిధి 466/470, అచ్చ భువనకృతి 465/470, బీపీసీలో తస్లీమ్ 432/440, మారంపల్లి అక్షయ 431/440, సీఈసీలో ఎల్ల హిందూ 489/500, మునుగూరి శ్రీవర్షిణి 485/500లు స్టేట్ ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ , ఉపన్యాసక బృందం అభినందించారు.

**పీఆర్భీయం కళాశాలలో...**

ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో పీఆర్భీయం కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఈ.రిషిత 466/470, బీపీసీలో ఇర్ఫాన్ హైమద్ 432/440, సీఈసీ విభాగంలో 485/500 మార్కులు సాధించి పట్టణంలో అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, సిబ్బంది అభినందించారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ప్రశాంత్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘ రాష్ట్ర యువజన విభాగ కార్యవర్గ సభ్యులుగా పట్టణానికి చెందిన నల్ల ప్రశాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు చిలివేరి రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజా, యువజన అధ్యక్షుడు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాల కమిటీతో చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో సమస్యలను పరిష్కరిస్తానని, చేనేత సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## పీజీ ఫలితాల్లో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

కోరుట్ల, ప్రభాతవార్త

శాతావాహన యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన పీజీ మొదటి, మూడవ సెమిస్టర్ ఫలితాల్లో రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాల కోరుట్ల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంఎస్సీ మ్యాథ్స్ విభాగంలో మాసుల నవ్య 8.4, పల్లికొండ పావని 8.24, ఆస్మా 7.25, ఫమీద సితల్ 6.93, ఎంకామ్ విభాగంలో పిట్టల వందన 7.14, చింతామణి కావ్యశ్రీ 7.08, బంగారి చందన, దానవేని చందనలు 6.78, సిరికొండ భూమిక 6.76, పేట శుభదర్శిని 6.18జీపీఏల సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి అంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

**- పాల్గొన్న డిసిపి అధ్యక్షులు మక్కాన్‌సింగ్**

**- చౌరస్తాలో పోటా పోటీ నినాదాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అది నాయకుడు, భావి భారత దేశానికి కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ పట్ల భారత ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న అప్రజాస్వామ్య విధానాలకు నిరసనగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ పట్ల అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీముద్దీన్, కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఖని చౌరస్తాలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, మాజీ ఎఐసిసి అధ్యక్షులురాహుల్ గాంధీపై మోడీ ప్రభుత్వం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయని, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నమోదు చేసి గుజరాత్ కోర్టు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి రామగుండంకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు బిఆర్ఎస్, తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు బిఆర్ఎస్ నాయకులు చల్లగురుగుల మొగిలి, తోడేటి శంకర్ గౌడ్, గుంపుల ఓదెలు యాదవ్, సిరాజుద్దీన్, దాసరి ఎల్లయ్య యాదవ్, దామ నర్సయ్య, తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.




## సమస్యల పరిష్కారానికి కృషి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కరించడానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో మన ఇంటికే మన సంజయ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సమస్య సాధనకు కృషి చేస్తున్నాడు. వర్షాకాలంలో నీరు నిలవకుండా చూసుకోవాలని, అంటురోగాలు వ్యాపించకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అనంతరం అయిలాపూర్‌రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీ బిల్డర్స్, అగ్రికల్చర్ నూతన కార్యాలయాన్ని కల్వకుంట్ల సంజయ్‌కుమార్, డీఎస్పీ రాజశేఖర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, వార్డు ఇంచార్జీ కస్తూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా తపాల బీమా

కోరుట్ల, ప్రభాతవార్త




రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన దొనకంటి శ్రీనివాస్ అనే వ్యక్తి మరణించగా, ఆయన కుటుంబానికి తపాల బీమా అండగా నిలిచింది. హాజీపుర ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ పనినిమిత్తం బైక్‌పై వెళ్తుండగా ఆకస్మాత్తుగా కోతులు అడ్డురావడంతో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో మరణించాడు. శ్రీనివాస్ అనే వ్యక్తి పోస్టు ఆఫీస్‌లో ప్రమాద బీమా పథకాన్ని తీసుకోవడంతో అతని కుటుంబానికి బీమా కింద రూ. 10లక్షలు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కును స్థానిక పోస్టాఫీస్ కార్యాలయంలో మృతుని భార్య దొనకంటి లతకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పోస్టర్ సూపరెండెంట్ పసునూరి ప్రభాకర్ మాట్లాడుతూ సంవత్సరానికి రూ. 396తో బీమా తీసుకుంటే ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి కుటుంబానికి రూ. 10లక్షలు అందజేయబడుతుందన్నారు. ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలకుగురైతే రూ. 60వేలతో పాటూ రవాణా చార్జీలు వర్తిస్తాయన్నారు. మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే కార్మికులు ఈ బీమా తీసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్‌పెక్టర్ నందయ్య, పోస్టల్ అసిస్టెంట్ ప్రవీణ్, మెయిల్ ఓవర్సీర్ అంజయ్య, పోస్ట్‌మెన్ నారాయణ, పోస్టల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# విఏలకు సెర్ప్ కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**జగిత్యాల,ప్రభాతవార్త :**
తెలంగాణ పేదరిక నిర్మూలన సంస్థ టిసెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి అమలు చేయుచున్న వివిధ కార్యక్రమాల గూర్చి శుక్రవారం మండల సెర్ప్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బ్యాంక్ లింకేజీలో ఏ నెలకు ఆ నెల టార్గెట్ ప్రకారం యంసిపిలు చేసి అర్హులైన సంఘాలకు రుణాలు ఇవ్వాలని,అట్టి తీసుకున్న ఋణాలతో సభ్యులు ఆర్థిక వనరులు వచ్చే ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు,ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు ఏర్పాటు చేయించాలని,మహిళ రైతులతో రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేయాలని తద్వారా రైతులే వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం స్వంతంగా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని,ఇంకా విఓఏలు ప్రతి సమాచారం



వారి లాగిన్‌లో రెగ్యులర్‌గా ఎంట్రీ చేయాలని,బ్యాంక్ లింకేజీ రుణాలు సక్రమంగా వాయిదాలు బ్యాంకులో చెల్లించే విధంగా చూడాలని,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇజియం ద్వారా ఉచిత శిక్షణలు ఇప్పించి ఉపాధి కల్పించడం జరుగుతుందని,స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంతలు,కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయించాలని,స్త్రీనిధి రుణాలు, రికవరీ టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా కూర గాయల విత్తనాల ప్యాకేట్స్‌ని మండల సమాఖ్య తరపున విఓఎలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా బ్యాంక్ లింకేజీ ఎపియం రమాదేవి మండల ఎపియం వి.గంగాధ ర్,సిసిలు పి.గంగా రాం ,పి.విద్యా సాగర్, బి.రవీందర్, సిహెచ్ సంతోష్, సినిధి మేనేజర్ రాణి,సమాఖ్య కార్యదర్శి భారతి, రెండు మండలాలకు చెందిన గ్రామాల గ్రామ ఐక్య సంఘ అసిస్టెంట్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ జిపిఎఫ్ ఖాతాల బదలాయింపు

**జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



త్వరలో జిపిఎఫ్ ఖాతాల బదలాయింపు జరుగుతుందని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతె,చిన్న మెట్‌పల్లి పాఠశాలల ఇంగ్లీష్ మీడియం అప్లికేషన్ కోసం అవసరమైన అండర్ టేకింగ్ సర్టిఫికేట్లను జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా ఉద్యోగ,ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఖాతాలు బదలాయింపు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని త్వరలోనే అందరు ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఖాతాలు జగిత్యాల జిల్లాకు బదలాయింపు జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణను పరామర్శించిన పొన్నం ప్రభాకర్

**ఎల్‌జి రామ్‌కు నివాళులర్పించిన మాజీ ఎంపి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్‌జి రామ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ పరామర్శించారు.శుక్రవారం జగిత్యాలలోని రమణ ఇంటికి వచ్చిన ప్రభాకర్ ఎల్‌జి రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి రమణతో పాటు సోదరులు శేఖర్,శ్రీనివాస్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.పొన్నం ప్రభాకర్ వెంట సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు ఆది శ్రీనివాస్,జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ తదితరులున్నారు.

## జ్యోతి స్కూల్లో స్వాగతోత్సవ్ వేడుకలు

**జగిత్యాల,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో స్వాగతోత్సవ్ 2023 పేరిట వేడుకలు నిర్వహించి పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులను వారి తరగతి ఉపాధ్యాయులు పూల గుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా చేరిన విద్యార్థులు వారి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.అదే విధంగా కొత్తగా చేరిన విద్యార్థులు వారి అనుభూతులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి కిరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజితారావు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా హబీద్ నియామకం

**నియామకపత్రం అందజేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ హబీద్‌ను పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నేహాల్ నియమించారు.శుక్రవారం స్థానిక ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి నియామకపత్రాన్ని హబీద్‌కు అందజేశారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా హబీద్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి,సమిష్టిగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి మోయిజొద్దీన్,కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజొద్దీన్ మన్సూర్,షకీల్ ఖాన్ పాల్గొన్నారు.

## గుంజపడుగులో బిఆర్ఎస్ గ్రామ శాఖ విభాగ సమావేశం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తూర్పటి అంజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ విభాగ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్,బిసి సెల్ మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఎరవేని రమేష్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను వచ్చే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని,గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి,సర్పంచ్,వార్డు సభ్యులు,ప్యాక్స్ వైస్ చైర్మన్,గ్రామ నాయకులు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చదువుల తల్లికి నాగవల్లి దళార్చన

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల అర్బన్ కాలనీ తారకరామ నగర్‌లో కొండపై వేంచేసి ఉన్న చదువుల తల్లి సరస్వతి మాత ఆలయంలో పవిత్ర ఆషాఢ మాసం శుక్రవారం సంద ర్భంగా మా తలచే నాగవల్లి దళార్చన నిర్వహించారు.ఈ సంద ర్భంగా సరస్వతి మాతను భక్తులు విశేష సంఖ్యలో దర్శించు కున్నారు.విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదముతో పాటు ఆశీర్వ చనం చేశారు. అమ్మవారి నామ స్మరణతో ఆలయమంతా మారు మోగింది.ఈ సందర్భంగా ఆలయాన్ని సాంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు.విశేష సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు అంత పండుగ వాతావరణం సంతరించుకుంది.

## తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

**ధర్మపురి,ప్రభాతవార్త :**



రైతులు వ్యవసాయ సాగుకోసం తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ రైతులకు రూ.17 లక్షల రుణాలను శుక్రవారం పంపిణీ చేశారు. బావి తవ్వకం,పైప్‌లైన్ ఏర్పాటు కోసం ఈ రుణాలను సదరు రైతులు తీసుకోగా వారికి చెక్కులను పంపిణీ చేశారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ పెరుమాండ్ల ఎల్లగౌడ్,సీఈవో అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

## నా కొడుకును చదివించండి

**నిరుపేద తల్లిదండ్రుల వేడుకోలు**

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన చెందిన కొండ్ర సతీష్ తన ఉన్నత చదువులు కొనసా గించడానికి దాతల కోసం ఎదురుచూస్తున్నాడు.కాగా సతీష్ ఒక దళిత నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి.వారి తల్లిదండ్రులు కాయకష్టం చేసి ఇన్ని సంవత్సరాలు 10వ తరగతి,ఇంటర్మీడియట్ వరకు చదివించారు. ఉన్నత చదువుల కోసం డబ్బులు లేక ఆ పేద తల్లిదండ్రుల ఆవేదన చెందుతూ నా కొడుకును చదివించాలని,దాతలు సహాయం చేయాలని,చదువు కొనసాగాలంటే రూ.70 వేల విలువగల ల్యాప్‌టాప్‌ను అందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.సహాయం చేయదలచిన దాతలు ఫోన్ నంబర్ 6302858824 కు ఫోన్ చేయాలని వేడుకుంటున్నారు.



మెటుపల్లి వార్త

## 9 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి నియోజకవర్గంలో 9 ఏళ్లుగా ఎమ్మెల్యే కొనసాగుతున్న దాసరి మనోహర్‌రెడ్డి ఒక్క ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయం వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని 500 మందితో ధర్నా నిర్వహించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇల్లు లేక ఎందరో అభాగ్యులు టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారని ఆశిస్తూ ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే చేతగానితనం వల్ల ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు.గ్రామాల్లో ఇల్లు లేక కొంతమంది నిరుపేదలు పరదాలు వేసుకొని జీవిస్తున్నారని అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి కాంగ్రెస్ గడపగడపకు విజ్జన్న అనే కార్యక్రమంలో ద్వారా గ్రామాల్లో చేపట్టిన పాదయాత్రలో ఎంతోమంది ఇల్లు లేక అవస్థలు పడుతున్నారని గ్రహించి తన అనుచరుల ఎంతమంది డబుల్‌బెడ్



రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తుచేసుకున్నారు సర్వే చేయించగా 1100 మంది దరఖాస్తు చేసుకుంటే ఏ ఒక్కరికి పెద్దపల్లి ఎమ్మెల్యే ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదా అన్నారు.డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని ఓట్లు వేయించుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కేసీఆర్ హరీష్ రావు నియోజకవర్గం కొన్ని వేల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తుంటే పెద్దపల్లి ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రిని అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. రెండుసార్లు పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచి తన ఆస్తులను పెంచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మండలంలో ఏ వాడ ఎక్కడ ఉంటుందో తెలియని ఎమ్మెల్యేని గెలిపించి ప్రజలు తప్పు చేశామని ఆత్మ విమర్శ చేసుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పేదల ఇళ్ల కోసం ఎంత దూరమైనా వెళ్ళడానికి కాంగ్రెస్ పార్టీ ముంటుందని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావాలని ప్రజలు ఎమ్మెల్యే దగ్గరికి పోయే అవకాశం లేదని ఒక నియంతలాగా వ్యవహరిస్తున్నారని విజయరమణారావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులకు వెంకటేశ్వరరావు, శ్వేత,సంతోష్‌రావు, సింగిరెడ్డి ఎల్లమ్మ, రాజేశ్వ ర్‌రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వర రావు,నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సారయ్యగౌడ్, ప్రకాష్‌రావు, మహేందర్,ప్రేమ్ సాగర్‌రెడ్డి, చిలుక సతీష్,ఎస్కే అక్బర్ , అలీ, మఖ్రూమ్,అమ్ముల రాయమల్లు, కొండ తిరుపతిగౌడ్, పెద్దపల్లి దేవ రాజు, రామచంద్రారెడ్డి, అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## చైతన్య టెక్నో పాఠశాలలో బాలికలకు షీటీంపై అవగాహన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో బాలికలకు షీటీం వారు అవగాహన సదస్సు నిర్వహించారు.ఆడపిల్లలకు ప్రమాదం సంభవించినప్పుడు తనను తాను ఏ విధంగా రక్షించుకోవాలో అవగాహనను కల్పించారు.అంతే కాకుండా 14 సంవత్సరాలు నిండని బాలబాలికలతో వెట్టి చాకిరి చేయించకూడదని అది నేరంగా పరిగణించాలని చెప్పారు.షీటీం టోల్ ఫ్రీ నెంబర్‌ని ఏ విధంగా వినియోగించుకోవాలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సచిన్,డీన్ మురళి,సి బ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ,షీటీం బృందం ఎఎస్ఐ వాలీబాగ్, డబ్ల్యూపిసిలు మంజుల,సౌజన్య,ఉపాధ్యాయులు,విద్యార్ధులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతోనే పార్టీ బలోపేతం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు ఎండి మునీర్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా బండి రాయ మల్లు ఉపాధ్యక్షులుగా రాజయ్య,మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి,కాంగ్రెస్ గ్రామశాఖ యూత్ అధ్యక్షునిగా ఏగోలపు కుమార్,ఉపాధ్యక్షులుగా నరేష్,రమేష్‌తో పాటుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని మండల పార్టీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతనికి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు ఎండి మునీర్,సర్పంచ్ ఒరుగంటి కొమురయ్య,శ్రీపతి మొగులయ్య, ఏగోలపు రాజయ్య,బండి పుల్లయ్య,ఆషాడపు సారయ్య, రాయమల్లు,గజనవేన సదయ్య, మాదాసి సతీష్,అల్లం దేవేందర్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి,రణవేన శ్రీనివాస్,క్రాంతి,రహీం,కలవల శ్యామ్‌తో పాటు మహిళలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చిన విజయరమణారావు

ఎలిగేడు,ప్రభాతవార్త :




తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మద్దతు తెలిపి సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులను మోసం చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కి మల్టీ వర్కర్స్ వ్యవస్థను తొలగించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కారోబార్ బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరరావు,ఉపసర్పంచ్‌లకి వెంకటేశ్వరరావు, వంగా అజయ్, సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,కొండ తిరుపతిగౌడ్,అంగుళా రమేష్, సారాయిగౌడ్,ప్రకాష్‌రావు,శివపల్లి ఉపసర్పంచి వంగ అజయ్ లతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు పెన్షన్ అందజేయాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 20 వేల పెన్షన్ అందించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రూపురెడ్డి సునీతరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస ఆదేశాల మేరకు ఎలిగేడు మండలం నారాయణపల్లె సర్పంచి మాడకొండల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలో అమలుచేస్తున్న విధంగా తెలంగాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పాస్ రైల్వే ప్రయాణం ఆరోగ్య కార్డు,వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ పదవులు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ యోధులుగా ప్రకటించి సముచిత స్థానం కల్పించాలన్నారు. వీరి వెంట రమాదేవి,మనమ్మ,లక్ష్మి,సబ్బు బుచ్చమ్మ,చెప్పరి పద్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురు వందన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో వ్యాస పూర్ణిమను పురస్కరించుకొని స్థానిక వికెబి ఫంక్షన్ హాల్‌లో వివిధ మండలాలకు చెందిన 69 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ గురు వందన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంద మకరంద్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచే విధంగా ఉపాద్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చాలా పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు అదేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అందరూ ఉపాధ్యాయుల అవసరం అని అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘాన్ని అభినందించారు.ప్రధాన వక్త తెలంగాణ గ్రామ వికాస్ సంయోజక్ జిల్లా సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ జాతీయ భావాలు దేశభక్తి



విద్యార్థుల్లో పెంపొందించడంలో ఉపాద్యాయులే ప్రధాన పాత్ర వహించాలని భావిభారత సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదే అని అందుకు తపస్ సంఘ సభ్యులు ముందుండాలని కోరారు.అలాగే సమాజంలో వివిధ సేవా కార్య క్రమంలో పాల్గొనడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉపాధ్యా యుల సమస్యలు సాధించడానికి రాష్ట్ర నాయ కత్వం ముందుంటుందని జగిత్యాల జిల్లా సభ్యత్వంలో రాష్ట్రంలోనే ముందుందని అందుకు కార్యకర్తలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రదాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు,రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేంధర్‌రావు,వొడ్నాల రాజశేఖర్, ట్రావెల్ బన్నీచంద్రదీప్,వీరమల్ల వెంకట రమణ, ఎలిగేటి రాజేంద్రప్రసాద్,గుడిసె పూర్ణ చందర్, జిల్లా బాద్యులు గడ్డం మహిపాల్‌రెడ్డి, మేన్నేని నీలిమతో పాటు జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరింది. ఈ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల వారే ఉంటారు కాబట్టి ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చక వారి పట్ల చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసి ప్రజలకు సేవ చేసిన వారిని విస్మరించడం ప్రభుత్వానికి తగదని, ప్రభుత్వం వీరి డిమాండ్లను నెరవేర్చే వరకు వారికి మద్ధతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర రాములు, పెద్దిగారి శ్రీనివాస్, మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేసిన కుటుంబానికి అండగా ఉంటా

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ఆవుల రవి మృత్యువుతో పోరాడి అవయవదానం చేసి ఐదుగురి ప్రాణాలను కాపాడారని ఆ కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ మేరకు శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. అతని కుమారునికి ఉచిత విద్యను అందించేందుకు తను సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బిఆర్ఎస్ నాయకులు రెడ్డి సంఘం అద్యక్షులు కెతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, గసికంటి కుమార్, బందారపు అజయ్‌కుమార్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఆశోద రాజయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విభజన హామీలు నెరవేర్చి.. ప్రధాని వరంగల్‌లో పర్యటించాలి

### - మండల సర్పంచుల ఫోరం

సైదాపూర్, ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్రం విభజించినప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చిన అనంతరమే ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ జిల్లా పర్యటన చేయాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శి చందా శ్రీనివాస్, కాయిత రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారాలను ఏర్పాటు చేస్తామని ప్రధాని హామీ ఇచ్చి ఇప్పటి వరకు వాటి ఊసే ఎత్తడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి పార్టీ, ప్రధాన నరేంద్ర మోడీ విధానం అరచేతిలో బెల్లం పెట్టి మోచేత్తో నాకించే విధంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తక్షణమే విభజన హామీలపై ప్రకటన చేసి వరంగల్‌లో పర్యటించాలని వారు కోరారు. దేశంలోని యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇదేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఇప్పటి వరకు 25 శాతం ఖాళీలు ఉన్నాయని, భర్తీ ప్రక్రియ చేపట్టకుండా కేంద్ర ప్రభుత్వం వేడుక చూస్తుందని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్న కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగాలను కూడా ఒప్పంద ఉద్యోగాలతో నడుపుతూ కాలం వెళ్ళదిస్తుందని, నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలను లెక్కకడితే ఇప్పటి వరకు 9 సంవత్సరాలలో 18 కోట్ల ఉద్యోగాలను నిరుద్యోగులు కల్పించి తిరగాలని వారు డిమాండ్ చేశారు. విభజన హామీలను నెరవేర్చడంతో పాటు కేంద్రంలోని బిజెపి పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు బిజెపి పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని వారు హెచ్చరించారు.



## జాతీయ మానవ హక్కుల కమిటి మండల అధ్యక్షులు, ఉపాధ్యాక్షుల ఎన్నిక



శంకరపట్నం, ప్రభాత వార్త:
శంకరపట్నం మండలం జాతీయ మానవ హక్కుల కమిటి శంకరపట్నం మండల అధ్యక్షునిగా దండు సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా మోతె సదయ్యలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్ శుక్రవారం నియామకం చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.... పాత్రికేయులుగానే కాకుండా జాతీయ మానవ హక్కుల కమిటిలో చేరి ప్రజలకు మరింత సేవ చేయాలని లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. సమ్మయ్య, సదయ్యలు మాట్లాడుతూ.... త్వరలో మండలంలోని అన్ని గ్రామాలకు కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా నియామకం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, జిల్లా అధ్యక్షులు ఆకుల సంజీవ రావుతో పాటు ప్రతి ఒక్కరికి సమ్మయ్య, సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం



సైదాపూర్, ప్రభాత వార్త:
ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పై అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్ ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి క్రిష్టయ్య ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు రాఘవులు, మాజీ సర్పంచ్ దొంత సుధాకర్, మాజీ ఎంపిటిసి మండల కొమురయ్య, మండల నాయకులు చల్లూరి రవీందర్, బత్తుల లక్ష్మణ్, దాసరి సందీప్, అనగోని శ్రీనివాస్, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట బిజెపి నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



తెలంగాణ బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్ గా నియమితులైన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ని జమ్మికుంట పట్టణ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. మీ దిశా నిర్దేశంతో తెలంగాణలో బిజెపి లక్ష్యసాధనకై పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, శనిగరపు రవి, ఎస్సి మోర్చా అధ్యక్షుడు ఠాకూర్ రాకేష్, బిజెపి పట్టణ కార్యదర్శి ఎల్లేందుల శ్రీనివాస్, ఎస్సి మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




## మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీకి దేశా వ్యాప్తంగా అదరణను చూసి కేంద్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలు చేయడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మోడి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐసిసి మాజి అధ్యక్షుడు రాహూల్ గాంధి పార్లమెంట్ సభ్యత్వ అనర్హత వేటు కేసు విషయంలో హైకోర్టు స్టే నిరాకరణ రాజకీయ కుట్ర అని అరోపించారు. దేశంలో మతపరమైన రాజకీయాలు చేస్తు కాంగ్రెస్ పార్టీకి అదరణను ఓర్వలేక దుర్మార్గమైన రాజకీయలు చేస్తున్నారని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేక రాహుగాంధి పై హైకోర్టు తీర్పు ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షుడు అకునూరి బాల్‌రాజు, సూర దేవరాజ్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కమ్యూనిటి హాల్ అదనపు అంతస్తు భూమి పూజ



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త
పట్టణంలో 21 వార్డులో మహిళ కమ్యూనిటి అదనపు అంతస్తు నిర్మాణంకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళ సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణి స్త్రీలకు అరోగ్య కిట్లు పంపిణి, కేసిఆర్ కిట్లు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. మహిళ సమైక్య సంఘల వారికి ప్రభ్వుత ఉపాధి బుణాలు అందిస్తూ గ్రామీణ పెదరిక నిర్మూలన, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల ద్వారా విశేష సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ రవి , వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వెంకటేశం, తదిరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహాన

చొప్పదండి ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని డా.బిఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023పై అవగాహాన నిర్వహించారు. ముఖ్య అథితిగా డిఆర్‌డిఏ పిడి ఎ. శ్రీలత హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్, ఐకెపి ఎపిఎం నర్మద, వివిధ గ్రామాలు విఒఏలు, సిఏలు, పంచాయితి కార్యదర్శులు, ఎపిఒ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ బరిలో... ముదిరాజ్.. వర్సెస్ ముదిరాజ్

**- ముల్లును ముల్లుతోనే తీయడానికి గులాబి బాస్ వ్యూహం**

**- అన్ని నివేదికలు పరిశీలిస్తున్న అధినేత.. ఈటల వీక్‌నెస్‌పై ఎదురుదాడికి గులాబి గురి**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో.. శాశ్వత శత్రువులు గానీ, శాశ్వత మిత్రులు గానీ ఉండరని నానుడి. ఎవ్వరితో స్నేహం.. ఎంతకాలం ఉంటుందో.. ఎవరు చెప్పలేని ఈ సమాధానానికి 2023-24 సంవత్సర కాలమే హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయ ప్రత్యర్థుల వ్యూహ, ప్రతివ్యూహాలను కాలమే గురువై పరిష్కరించబోతున్నది. రాష్ట్ర బిఆర్ఎస్.. బిజెపి పార్టీల అధినేతలు ఒకనాటి ఒకగూటి పక్షులే.. నా తమ్ముడు రాజేందర్.. నా కుడిభుజం.. అన్న అధినేతను.. నా రాజకీయ గురువు, నా అధిష్టానం అన్న ఆ పదాలు హుజురాబాద్ నియోజకవర్గంలోనే ఆనాడు ఇరువురు నేతలు రాష్ట్రానికి వినిపించిన ఆ చిలుక పలుకులు ఈనాడు కేసిఆర్ వీక్‌నెస్ నాకు తెలుసు.. కేసిఆర్ బలం నాకు తెలుసు.. అని ప్రతికూల మాటలు ప్రత్యర్థిగా ఈటల రాజేందర్ మాటల తూటాలు పేలుస్తుండగా బిఆర్ఎస్ పార్టీ అధినేత గులాబి బాస్ హుజురాబాద్ నియోజకవర్గంలో గత నెలరోజులుగా వ్యూహ.. ప్రతివ్యూహాలు రూపొందించి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకుని తన వీక్‌నెస్ పైననే దాడిచేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతానంటున్న ఈటల రాజేందర్‌ను ఆదిలోనే హంస పాదువేసి చాణక్య రాజనీతితో ముల్లును ముల్లుతోనే తీయడానికి హుజురాబాద్‌లో ఈటల రాజేందర్‌ను ఎదుర్కొవడానికి బలమైన బిసి వర్గాల అభ్యర్థి ముదిరాజ్ బిడ్డ కరీంనగర్ కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్‌ను బరిలోకి దింపి ఈటల పొకడలకు అడ్డుకట్టవేయాలని గులాబి బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర అధిష్టాన నేతలకు తారకమంత్రం ఊదినట్లు ప్రభాతవార్తకు విశ్వాసనీయంగా తెలియవచ్చింది. ఈటల రాజేందర్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కమాలాపూర్ మండలానికి చెందిన వ్యక్తికాగా, పింగిలి రమేష్ సైతం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తి, ఈటల రాజేందర్ కంటే సీనియర్ రాజకీయ నాయకుడు, తెలుగుదేశం పార్టీ నేత ముద్దసాని దామోదర్ రెడ్డి ప్రియశిష్యుడిగా జిల్లాలో పేరుపొందిన పింగిలి రమేష్ రాష్ట్రంలోని ముదిరాజ్ సామాజిక వర్గ సంఘాలతో ఈటల రాజేందర్‌కు ఎంత పరిచయాలు ఉన్నాయో.. పింగిలి రమేష్‌కు కూడా అంతే ముదిరాజ్ సంఘాల మద్దతు ఉంది. 2001లో విలాసాగర్ సర్పంచ్‌గా, 2006లోమండల టిడిపి ప్రెసిడెంట్‌గా పనిచేసి, 2009లో టిడిపి నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చారు. 2015లో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, 2019లో రెండోవ సారి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, 2020 ఇల్లందకుంట సింగిల్‌విండో చైర్మన్‌గా, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్‌గా, ప్రస్తుత కరీంనగర్ జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్‌గా పింగిలి రమేష్ కొనసాగుతున్నాడు. ఈటల రాజేందర్‌కు పింగిలి రమేష్ అత్యంత నమ్మకస్తుడిగా, అంతరంగ వ్యక్తిగా ఉన్నాడు. 2021 ఆక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నిక సందర్బంగా ఈటల రాజేందర్ బిజెపి పార్టీలోకి వెళ్లిపోయిన పింగిలి రమేష్ అప్పటి టిఆర్ఎస్ పార్టీకి కట్టుబడి ఉండి నేటి వరకు పార్టీలో కొనసాగుతున్నాడు. ఇటీవల ఆరు మాసాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో పాడి కౌశిక్‌రెడ్డికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా అప్పగించిన నాటి నుండి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఇటు స్వపక్షంలోని నాయకులతోను, ప్రతిపక్ష నాయకులతోను సమన్వయంగా మెలగడంలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయి. దీనితో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని, తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌లను ఇద్దరిని సంది కూదుర్చడానికి ప్రభుత్వం చాలా కసరత్తు చేయవల్సి వచ్చింది. ఆ తదుపరి ఇటీవల కాలంలో చేసిన పనికి, చేయని పనికి... అన్న మాటలకి, అనని మాటలకి " పేరుపోయిన వ్యక్తి పెనం ఎత్తుకుపోయినట్లు" ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై అనేక అరోపణలు, అబండాలు సామాజిక వర్గాల మీద బూతుల దాడులు, ఇటు పత్రికలలో, అటు ఎలక్ట్రానిక్ మీడియాలలో దుమ్మెత్తి పోసాయి. దీనితో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం గులాబి బాస్ ఆధేశాలతో విప్ కౌశిక్ రెడ్డి ఎట్టకేలకు ముదిరాజ్ సామాజికి వర్గానికి క్షమపణలు చెప్పడంతో సమస్య సద్దుమనిగిపోయినట్లు అయింది. తుఫాన్ ముందు ప్రశాంతత లాగా తెలంగాణ రాష్ట్రంలో 2023 చివరలో జరుగనున్న ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి బిఆర్ఎస్ పార్టీ 0.1 శాతం కూడా దూరం కాకుండా ముదిరాజ్ బిడ్డలకు అసెంబ్లీ సీట్లలలో ఒకటి రెండు సీట్లు పెంచే ఆలోచనతో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌పై ఇదే ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పింగిలి రమేష్‌ను రంగంలోకి దింపి నియోజకవర్గంలోని అన్ని బిసి సామాజిక వర్గాల మద్దతు ఎస్సి, ఎస్టి, మైనార్టీల మద్దతుతో హుజురాబాద్‌లో ముల్లును ముల్లుతోనే తీయాలన్న చాణక్యనీతితో గులాబి బాస్ కేసిఆర్ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇద్దరు ముదిరాజ్ నేతల నివేదికలను పరిశీలించినట్లు తెలియవచ్చింది. మొదటి వరుసలో పింగిలి రమేష్, రెండోవ వరుసలో హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేం ద్రానికి చెందిన రాష్ట్ర మత్స సహకార సంఘం చైర్మన్ పిట్టల రవీందర్ పేర్లను గులాబి బాస్ పరిశీలించినట్లు తెలిసింది. వీరిద్దరిలో స్థానికంగా నియోజకవర్గంలోని 107 గ్రామ పంచాయితీలు, 25 ఆమ్లేట్‌ల పరిధిలో రెండు లక్షల 36వేల 800పై చిలుకు ఓటర్లకు ఈటల రాజేందర్ ఎంత సుపరిచితుడో.. కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్ని వర్గాల ప్రజలకు అంత సూపరిచితుడని ఇంటలిజెన్స్ వర్గాలు గులాబి పార్టీ అధిష్టానానికి నివేదికలు అందజేసినట్లు తెలిసింది. పింగిలి రమేష్ భార్య ప్రస్తుతం విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నది. అటు టిడిపి ప్రభుత వ్ంలో, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో మచ్చలేని నాయకులుగా ఉన్న ఇద్దరిలో ఒకరు ఈటల రాజేందర్ కాగా, మరో వ్యక్తి పింగిలి రమేష్ అని సర్వేలు చేసిన అధికారులకు జనం వెల్లడించినట్లు తెలిసింది. హుజురాబాద్ నియోజకవర్గంలో 23వేల పైచిలుకు ఓట్లు ముదిరాజ్‌లే కాగా, 16వేల పై చిలుకు ఓట్లు యాదవ్ కులస్థులై. ఎస్సి కులాలకు చెందిన 40వేల ఓట్లు ఎవ్వరికైతే పడుతాయో.. వారిని ఇంత కాలంగా విజయం వరిస్తు వచ్చింది. 23వేల ముదిరాజ్‌ల ఓట్లలలో 12వేల ఓట్ల పైచిలుకు ఓట్లు పింగిలి రమేష్ రాబట్ట గలుగుతే ఇక ఈ సారి బిఆర్ఎస్ తన స్థానాన్ని తాను నిలుపుకుంటుందని నివేదికల్లో బయట పడినట్లు తెలిసింది. ఈటల రాజేందర్‌ను హుజురాబాద్‌లో ఎదుర్కొవడానికి పింగిలి రమేష్‌కు అనుకూలంగా ఉన్న అర్హతలు- అధికార పార్టీ అభ్యర్థి కావడం, బిసి సామాజిక వర్గానికి చెందిన కావడం అందులో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం మరింత బలం చేకూరుతుందని సర్వే నివేదికల్లో ప్రభుత్వానికి నివేదికలు అధికారులు ఇచ్చినట్లు తెలిసింది. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికి తెలుగుదేశం పార్టీకి వీరభిమానులు ఉన్నారు. పింగిలి రమేష్‌ను అధికార పార్టీ అభ్యర్థిగా రంగంలో దింపితే అటు ఈటల రాజేందర్ దిక్కు వెళ్లిపోయిన నేతలు, కార్యకర్తలు, ఇటు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న అధిష్టానం, ఆయనకు ఉన్న హామాలీ, కుల సంఘాలకు నేత కావడంతో ఈటలను ఎదుర్కొవడానికి పింగిలి రమేష్ సరైన అభ్యర్ధని రాజకీయ విశ్లేషకులు సర్వే అధికారులకు వెల్లడించినట్లు తెలిసింది. హుజురాబాద్‌లో ఈటలను ఎదుర్కొవడానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మరెవరైన, ముదిరాజ్ సామాజిక వర్గం చేయుతనిసు ్తందో లేదోనన్న పలు అనుమానాలు వెల్లువెత్తాయి. ఇంటలిజెన్స్ వర్గాల ఇచ్చిన నివేదికలో ముదిరాజ్ సామాజిక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయితేనే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు, ఈటలను ఓడించాలన్న బిఆర్ఎస్ ప్రభుత్వ ఆలోచన విధానానికి ఇక్కడ సరైన కేంద్ర బిందువు పింగిలి ముదిరాజ్, ఈటల ముదిరాజ్‌ల మధ్య పోటీ జరిగుతేనే కేసిఆర్ కలలు కంటున్న ఈటల రాజేందర్‌ను అసెంబ్లీలో అడుగుపెట్టకుండా ఆదిలోనే హంసపాదు వేసి హుజురాబాద్‌లోనే మట్టి కర్పించాలన్న గులాబి బాస్ కసరత్తు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. పింగిలి రమేష్ అభ్యర్థిత్వాన్ని బిఆర్ఎస్ పార్టీలో అన్ని వర్గాల, అన్ని కులాల ప్రజలు అమోదిస్తున్నారు. గులాబి బాస్ రాజకీయ ఎత్తుగడలకు హుజురాబాద్ అభ్యర్థి ఈటల రాజేందర్ కేసిఆర్ వీక్‌నెస్ మీద దెబ్బకొడుతాడో.. లేక ముల్లును ముల్లుతోనే గులాబి బాస్ గుచ్చుకుంటాడో.. నియోజకవర్గంలో ప్రజలు వేచి చూడవల్సి ందే.

# విత్తన విక్రయ వ్యాపారులు మోసాలకు పాల్పిడితే క్రిమినల్ కేసులు

**- ఎరువు,విత్తన విక్రయ కేంద్రాల తనిఖీ**

**- లైసెన్స్ ఉన్న వ్యాపారుల వద్దనే రైతులు కొనుగోలు చేయాలి**

**- ప్రతి వస్తువుకు బిల్లు ఇవ్వాలే - క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఎరువు,పురుగు,విత్తన విక్రయ వ్యాపారులు రైతులను మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలంలోని ఎరువు,పురుగు, విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఈ పాస్ మెషీన్, స్టాక్, ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ ఉన్న వ్యాపారుల వద్దనే కొనుగోళ్లు చేయాలన్నారు. ప్రతి వస్తువుకు రైతు బిల్లు తీసుకోవాలన్నారు. వ్యాపారులు ఈపాస్ మెషీన్ ద్వారానే అమ్మకాలను చేపట్టాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో పంటల సాగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. అలాగే రైతులకు పంటల సాగు పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులు క్షేత్రస్థాయిలో ఇబ్బందులకు పడితే దగ్గరలో ఉన్న రైతు వేదికలో అందుబాటులో ఉండే ఏఈవోలను సంప్రదించాలన్నారు. రైతులు ఎల్లవేళ ఏఈవోలు అందుబాటులో ఉంటారని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ, ఏఈవో నరేష్, రైతులు ఉన్నారు.



## అమెరికాలో కూచిపూడి నృత్యంలో
# ఆకట్టుకున్న తెలంగాణ చిన్నారి

**మంథని - ప్రభాతవార్త:** పాశ్చాత్య దేశాల్లో భారతదేశ కళలకు అత్యంత ఆదరణ గుర్తింపు లభిస్తుండటం విశేషం. ఒకప్పుడు భారతదేశ కళల పట్ల చిన్నచూపు చూసే పాశ్చాత్య దేశాలు ప్రస్తుతం భారతదేశ కళలను దానిలో కూచిపూడి ప్రదర్శన పట్ల మక్కువ పెంచుకోవటం పట్ల మన కళలకున ు ప్రాధాన్యత చాటిచెపుతుంది. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలోని ప్రముఖ సంగీత నృత్యకళాశాలల కళా మండపం ఆధ్వర ్యంలో కళాప్రదర్శనలో మంథని ప్రాంతానికి చెందిన చిన్నారి రామక శ్రియ కూచిపూడి నృత్యంలో అలరించింది. అనస్టేల్ నగరంలోని రిచర్ట్ జె ఎన్సర్ట్ సాంస్కృతిక కేం ద్రంలో ఈ



కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సునిత శశిదర్ ల కుమార్తె శ్రియ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభినందించారు. శ్రియను సూర్యప్రభ, మహావాది మారుతిరావు ప్రత్యేకంగా అభినందించారు. దివంగత రామక లక్ష్మణమూర్తి అనంతలక్ష్మి మనుమరాలైన శ్రియ ఎల్లలు దాటి అమెరికాలో చేసిన నృత్యంతో అందరి మన్ననలను అందుకుంది. ఈ కార్యక్రమాన్ని 400మంది కళాభిమానులు వీక్షించటంతో పాటు శ్రియ తల్లిదండ్రులు గురువులకు, వాయిద్యబృందానికి సత్కారం చేశారు.

# భరోసా కేంద్రానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా పరిధిలో వేధింపులు, హత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు,బాలలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలంగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీస్,మహిళ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సహయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా భరోసా కేంద్రాల నిర్వహణకు నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరిగింది.జగిత్యాల జిల్లా పరిధిలో సైతం భరోసా కేంద్రం భవన నిర్మాణం చేపట్టే స్థలాన్ని జిల్లా ఎస్పీ శుక్రవారం హౌసింగ్ బోర్డులోని నూతనంగా నిర్మిస్తున్న సఖి సెంటర్ దగ్గర ఉన్న స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్,టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్,రూరల్ సిఐ ఆరిఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పారమిత

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** పారమిత విద్యాసంస్థలు, ఎక్స్ ప్లోరిక పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదురావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ రశ్మిత ప్రసాద్ లండన్ నగరంలో ఉన్న విశ్వ విఖ్యాత విశ్వవిద్యాలయమైన కేంబ్రిడ్జిలో ఒక వారం పాటు విద్యా విజ్ఞాన యాత్రలో భాగంగా జూలై 3వ తేదీ నుండి జూలై 9వ తేదీ వరకు వివిధ వర్క్ షాపులు, కాన్ఫరెన్స్‌లతో పాలుపంచుకుంటున్నారని, ఇందులో బాగంగా భారత దేశం నుండి వెళ్ళిన ప్రతినిధి బృందంలో పాఠశాల ప్రమోటర్లు, ప్రఖ్యాత విద్యావేత్తలు, విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పరిశోధకుల, హార్వర్డ్, కేంబ్రిడ్జ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు ఈ విద్యా సంబంధిత వర్క్ షాప్‌లో పాలు పంచుకుంటున్నారు. వచ్చే మూడు రోజులలో పారమిత చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావుచే భారత, బ్రిటీషు భాగస్వామ్యంతో విద్యావ్యవస్థ నిర్మాణంపై జూలై 8న ఆసక్తికరమైన ప్రసెంటేషన్ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశాలు భారతం విసా నుండి అధ్యక్షుడు ట్రస్మా ప్రతినిధులు, ప్రొఫెసర్లు, పరిశోధకులైన డైడోజా, స్టెఫని క్యాథెటినా, డైనా డనియేలా డాక్టర్ పీటర్ డడ్లి పాలు పంచుకుంటున్నారని అన్నారు. పారమిత డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు లండన్‌లో పారమిత పాత్రపై హర్షం వ్యక్తం చేస్తూ పారమితలో విద్యారంగంలో రాబోయే విప్లవాత్మకమైన మార్పులకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అన్నారు.



# పారిశుధ్య డ్రైవ్‌ను ప్రారంభించిన మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమీషనర్ సేవా ఇస్లావత్

**- 60 డివిజన్లలో 6 నెలల పాటు నిరంతర ప్రక్రియగా సానిటేషన్ డ్రైవ్**



**కరీంనగర్ మున్సిపల్ ప్రభాతవార్త:** వర్షాకాలంలో నగర ప్రజలకు విషజ్వరాలు ప్రభలకుండా నగరపాలక సంస్థ ముందస్తు చర్యలు చేపట్టిందని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నగర వ్యాప్తంగా 60 డివిజన్లలో 6 నెలల పాటు నిరంతర ప్రక్రియగా కొనసాగించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని కమీషనర్ సేవా ఇస్లావత్, పలువురు పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్‌రావు లాంచనంగా ప్రారంభించారు. అనంతరం దోమల నివారణ చర్యలకు ఉపయోగించే ఫాగింగ్ యంత్రాలను, స్ప్రే మోటారు పంపులను తనిఖీ చేసి పరిశీలించారు. స్ప్రే, ఫాగింగ్‌లో ఉపయోగించే లిక్విడ్ మందలను అందజేశారు. స్ప్రే చేసే మోటారు పంపుల రిపేరింగ్‌పై అధికారులకు సూచనలు చేసి, స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. నగర ప్రజల ఆరోగ్య రక్షణే మా ధ్యేయంగా వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి విష జ్వారాలు అనారోగ్య సమస్యలు రాకుండా నగరపాలక సంస్థ ముందస్తు చర్యగా స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను చేపట్టిందన్నారు. నగరంలో రోజు వారిగా చేసే పారిశుధ్య పనులతోపాటు ప్రత్యేకంగా దోమలు పెరగకుండా ఫాగింగ్, స్ప్రే, నీటి తొలగింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం నుండి 60 డివిజన్లలో నిరంతర ప్రక్రియగా ప్రతి ఇంటికి స్ప్రే చేయడంతోపాటు వాడ వాడల్లో ఫాగింగ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 60 డివిజన్లలో కార్పొరేటర్ల సహాకారంతో ఓపెన్ మురికి నాలాలు, ఓపెన్ ఖాళీ స్థలాలను శుభ్రం చేసి, 60 మంది కార్మికులు డివిజన్‌ల వారిగా పారిశుధ్య సిబ్బంది పరిసరాలను పరిశుభ్రం చేసి, ఎక్కడ వర్షం నీరు నిలవకుండా తొలగింపు చర్యలు చేపడుతారని తెలిపారు. అంతే కాకుండా ప్రతి వాడలో 4 ఫాగింగ్ వాహనాలతో, 14 హైండ్ లూమ్ యంత్రాల సహాయంతో ఫాగింగ్ చేస్తామని తెలిపారు. గతంలో ఒక్క ఫాగింగ్ వాహనంతో రెండు డివిజన్లలో ఫాగింగ్ చేయడం జరిగేదని, దాని వల్ల ప్రజల నుండి చాలా ఫిర్యాదులు వచ్చేవన్నారు. ప్రస్తుతం అలాంటి ఫిర్యాదు ప్రజల నుండి రాకుండా ఒక్కో రోజు ఒక యంత్రం ఒకే డివిజన్‌లో ఫాగింగ్ చేసేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇలా 15 రోజులకు ఒకసారి ఒక్క డివిజన్‌లో ఫాగింగ్ జరిగేలా చర్యలు తీస్కుంటు 60 డివిజన్‌లో ఫాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి డివిజన్‌లో 10 నుండి 15 సార్లు ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఉదయ సమయంలో మురికి నాలాలు ఉన్న చోట, చెత్తచెదారం ఉన్న చోట, ఖాళీ స్థలాలు ఉన్న చోట కూడ ఫాగింగ్ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలకు దోమల ద్వారా విష జర్వాలు రాకుండా ముందస్తుగానే స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలు కూడా వర్షంతో ఎక్కడైనా నీరు నిలిచినా, అపరిశుభ్రంగా ఉన్నా కార్పొరేటర్ల ద్వారా మా దృష్టికి సమస్యను తీసుకురావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రజలు మత ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మీ ఇంటి ఆవరనలో పాత వస్తువులు, టైర్లు, కూలర్, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు లాంటి వాటిలో వర్షం నీరు నిలవకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. నగరంలో గత పాలకుల పరిపాలనలో ప్రజలు చాలామంది డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులకు గురయ్యారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పురపాలక శాఖలో మంత్రి కేటీఆర్ ఎన్నో మార్పులు తీసుకురావడంతో ప్రస్తుతం విషజ్వరాల సంఖ్య క్రమంగా తగ్గిందన్నారు. కరీంనగర్ జిల్లాలో నగరపాలక సంస్థ మెరుగ్గా చేస్తున్న పారిశుధ్యం ద్వారా ప్రజలకు విషజ్వరాల సంఖ్య తగ్గిందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు విషజ్వరాల నుండి రక్షణ కల్పించేలా యుద్ధ ప్రాతిపదకన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నగర ప్రజలు ఎవరు కూడా ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ అన్ని రకాల చర్యలు చేపడుతుందని తెలిపారు. మెరుగైనా పారిశుధ్య పనులతో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, పారిశుధ్య సిబ్బంది, కార్మీకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఋణ రాయితీపై ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కొరకు
# దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఋణరాయితీపై ఆహారశుద్ధి పరిశ్రమలు పెట్టుకోవడానికి దరఖాస్తులను ఆహ్వానించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అగర్వాల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సెక్రటరీ అనిత ప్రవీణ్ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ఫుడ్ ప్రాసేసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సెక్రటరీ అనితా ప్రవీణ్ జారీ చేసిన ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ అనుమతితో జిల్లాలో ప్రధానమంత్రి పార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసేసింగ్ ఎంటర్ ప్రైజేస్(పిఎంఎఫ్ఎంఈ) ద్వారా కరీంనగర్ జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమలు పెట్టుకోవడానికి దరఖాస్తులను ఆహ్వానించానలి సూచించారు. ప్రభుత్వం ఫుడ్ ప్రాసేసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఋణాల మంజూరు కొరకు 35 శాతం ఋణరాయితిని కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేటు ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత, ఎవరైన ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహనందించాలన్నారు. తమ దరఖాస్తును పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ యొక్క సంబంధించిన వివరాలతో తమ దరఖాస్తులను జిల్లా పరిశ్రమల కేంద్రంలో సమర్పించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలతారెడ్డి, పిడి మోప్మా రవీందర్, పరిశ్రమల శాఖ అధికారి నవీన్‌కుమార్, ఎల్‌డిఎం ఆంజనేయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీతో పాటు ఉపాధి కల్పించే స్కిల్ కోర్సులు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రారంభం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(టిఎస్‌సీహెచ్ఈ), స్కిల్ సెక్టార్ కౌన్సిల్ ఇండియా సహకారంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న నూతన స్కిల్ కోర్సులు బిబిఎ(రిటైల్ మేనేజ్మెంట్) బిబిఎ(లాజిస్టిక్స్) డిగ్రీ కోర్సులలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పి.జి.కళాశాలకు అనుమతి లభించిందని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూతన కోర్సుల ప్రారంభ వేడుకలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు 3 సంవత్సరాల డిగ్రీ కోర్సు కేవలం చదువుకే పరిమితం అయిందని, కాని ఇక నుండి స్కిల్ కోర్సులలో చేరిన విద్యార్థినులకు చదువుతోపాటు మొదటి సంవత్సరం నుండి కోర్సు పూర్తి అయ్యేంతవరకు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా స్టైఫండ్ ప్రతినెల రూ.9వేలు విద్యార్థులకు వేతనంగా లభిస్తుందని తెలిపారు. కోర్సు పూర్తి అయిన తరువాత స్కిల్ సెక్టార్ కౌన్సిల్ వారు 100 శాతం ఉద్యోగ అశకాశాన్ని కల్పిస్తారు. ఈ కోర్సులతో చాలా మంది పేద విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి పొందుతారని తెలిపారు. ఈ స్కిల్ కోర్సులకు స్కిల్ సెక్టార్ కౌన్సిల్‌వారు వివిధ విభాగాల్లో కంపెనీలకు, కళాశాలకు అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తాయి. కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటుల వేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులలో డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్(దోస్త్) ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించవలసిందిగా కోరారు.

# మినీ జాబ్ మేళాలో 53 మంది ఎంపిక



**- జిల్లా ఉపాధి అధికారి దేవేందర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లా ఉపాది కార్యాలయంలో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 53 మందిని వివిధ కంపెనీలు ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి అధికారి దేవేందర్ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా ఉపాధి, శిక్షణ కార్యాలయంలో 8 కంపెనీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు ఏర్పాటు చేసిన మిని జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించగా 150 మంది అభ్యర్థులు హాజరైయ్యారని, 63 మంది రిజిష్టరు చేసుకొని 53 మంది ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినారని, 63 మందిని శార్ట్ లిస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఉపాధి అధికారి దేవేందర్‌రావు తెలిపారు. ఈ జాబ్ మేళాలలో భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ లిమిటెడ్, విడల్ ప్రైవేట్ లిమిటేడ్, షాపూర్, ఐఐఎఫ్ఎల్ ఫైన్షానియల్ లిమిటెడ్, ఆదర్శ ఆటోమోటివ్, గూగుల్ పే, పిజిఎన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, స్పందన ఫైనాన్షియల్ లిమిటెడ్, వరుణన మోటార్స్ తదితర సంస్థలు ఉద్యోగ మేళలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఘనంగా గుజపడుగు హరిప్రసాద్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లో గుంజపడుగు హరిప్రసాద్ మిత్ర బృందం, తెలంగాణ నాయీబ్రహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో వారు పాల్గొని జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో ఎంతో ప్రేమతో పాలు పంచుకున్న వాళ్ళందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ మీ ప్రేమ అభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటానని, మీ ప్రేమ అభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటానని, మీ ప్రనేమ అభిమానాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నం శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెమసారం తిరుపతి మాట్లాడుతూ.. గుంజపడుగు హరిప్రసాద్ జన్మదిన సందర్భంగా భగవంతుడు వారికి ఆయు రారోగ్యాలను, అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని జైలు జీవితం గడిపిన ఉద్యమకారుడు గుంపడుగు హరిప్రసాద్ అని, వారు రాజకీయంగా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యప్రేకమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐద్యవేదిక జిల్లా అధ్యక్షులు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఐక్యవేదిక కార్యదర్శి ముత్యాల లక్ష్మణ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గర్శకుర్తి శంకర్; రాష్ట్ర నాయకులు శ్రీరాముల బాల సురేందర్, జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, హాస్పిటల్ ఎండి గొట్టె మహేష్, వైస్ చైర్మన్ సాధవేని వినయ్; మిర్యలకొర్ మునీందర్, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకుడు స్వయంకృషి గడ్డం వీరేందర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, జిల్లా గర్శకుర్తి విద్యాసాగర్, గుంజపడుగు పవన్‌కుమార్, కొత్వాల అశోక్, వినీత్, కరీంనగర్ మండల అధ్యక్షుడు చెరుకు రమేష్, తంగళ్ళపల్లి గణేష్, కొత్తకొండ శ్రావణ్, ఠాకూర్, సాయిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణ పూర్తి చేసిన ఆశావర్కర్‌లకు సర్టిఫికేట్లు ప్రధానం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆశా కార్యకర్తల మొదటి బ్యాచ్ గృహంలో పసిబిడ్డ సంరక్షణ గురించి 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో చివరి రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.లలితాదేవి శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ ఆశా కార్యకర్తలకు శిక్షణ కోర్స్ పూర్తి చేసిన సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు గృహంలో సందర్శన సందర్భంగా పసిబిడ్డల అనారోగ్యం గూర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వారికి స్వస్థత చేకూరే విధంగా సేవలందించి తద్వారా శిశు మరణాల రేటును తగ్గించుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఒడిటిటి డాక్టర్ రాజగోపాల్‌రావు, శిక్షకులు పుష్ప, రాజగోపాల్, రవీందర్‌రెడ్డి, లక్ష్మీ, సులోచన, మెరిసి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్రతో దేశంలో బలపడిన కాంగ్రెస్

**- ప్రధాని మోడి దిష్టిబొమ్మ దగ్ధం**

**- కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ చెపట్టిన భారత్ జోడో యాత్రతో దేశంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని రానున్న ఎన్నికలలో శాసన సభ, లోక్‌సభ మేజార్టీ స్థానాలను కైవసం చేసుకుని అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు రాహుల్‌గాంధీ సభ్యత్వ అనర్హత ఫిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు స్టె ఇవ్వడానికి నిరకరించిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం, మోడి దిష్టిబొమ్మ దగ్దంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోనే వివిధ రాష్ట్రాలలో ఉన్న తొమ్మిది ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చివేసి బిజేపి ప్రభుత్వం గద్దెనేత్తిందని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షులు ముద్దంతిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, వెల్మ తిరుపతిరెడ్డి, గుంటి మల్లయ్య, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, పెద్ది రాజేందర్, చిలుక సంజీవ్, సంబోజి సునిల్, మారం శ్రీనివాస్, చిప్ప శ్రీనివాస్, మీస భూమయ్య, జాడి రాజు, కొలపూరి శ్రీకాంత్, మావురం రాములు, కునమల్ల రాజశేఖర్, గోస్కుల కొమురయ్య, సత్తు శ్రీనివాస్, ఎల్లాల సంతోష్ రెడ్డి, సంతోష్, బండారి వినోద్‌కుమార్, బండారి రాజేష్, ప్రేమ్‌కుమార్, కళ్యాణపు శ్రీనివాస్, పవన్, పురం చింటూ, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సర్పంచ్ తర్రె ప్రభలత**



రుద్రంగి, ప్రభాతవార్త :

వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలకుండా పరసిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ తర్రె ప్రభలత అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా క్లోరినేషన్‌పై ఇంటింటా తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తర్రె ప్రభలత మాట్లాడుతూ నీటిని కుండీల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచితే దోమలు పెరిగే అవకాశం ఉంటుందని వాటిని సమూలంగా నాశనం చేయడానికి మురికి వాడల్లో, ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన కుండీల్లో కిరోసిన్ పోయాలని తెలిపారు. దోమలతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి జ్వరాలు వస్తాయన్నారు. ఇండ్ల ముందు నిరుపయోగంగా ఉన్న నీటి కుంటలను మూసివేయాలని, నిల్వ ఉంచిన నీటిని యజమానులతో పారబోయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తున్నాం

**- వికాస్‌రావు, దీప**



వేములవాడటౌన్, ప్రభాతవార్త :

రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవ చేస్తున్నామని కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు దీప అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లిలో కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ తరపున గ్రామానికి ఉచితంగా వాటర్ ప్లాంట్ డోనేషన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో చెన్నమనేని వికాస్‌రావు దీప దంపతులను ఎదుర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలని చిన్న తరహా కుటరీ పరిశ్రమలు నెలకొల్పుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.

## త్వరలోనే డబుల్ బెడ్‌రూమ్‌లోకి గృహప్రవేశాలు

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:

నిరుపేదల కళలు సాకారం అయ్యే సమయం సమీపించిందని త్వరలోనే మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లోకి లబ్దిదారులతో త్వరలోనే గృహ ప్రవేశాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డబుల్‌బెడ్‌రూమ్‌లను పరిశీలించి మాట్లాడారు. ఏమైనా చిన్న చిన్న పనులు ఉంటే సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బందారపు అజయ్‌కుమార్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ భూమయ్య, చోటు, బిఆర్ఎస్ నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఆశోద రాజయ్య, కొలపాక ప్రశాంత్, నరేష్, రావణ్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్తులకు చేయూత ఇస్తున్న సర్పంచ్ కుమారుడు



గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ సర్పంచ్ పంజాల లక్ష్మి కుమారుడు పంజాల ఆంజనేయులు గ్రామస్తులకు చేయూతనిస్తూ ఆదుకుంటున్నాడు. ఇందులో భాగంగా ఇటీవల మరణించిన సుంకెపాక శంకరయ్య కుటుంబానికి తన వంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. గ్రామానికి చెందిన ఎవరు మరణించిన వారి కుటుంబాలకు తనవంతుగా ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. పేదవారికి సహాయం చేయడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## బిసిల రాజకీయబాట కరపత్రం ఆవిష్కరణ

రామడుగు ప్రభాతవార్త:

ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో ఈనెల 15న హైద్రాబాద్ పట్టణంలో నిర్వహించతలపెట్టిన బిసి ల రాజకీయబాట కరపత్రాన్ని మండల కేంద్రంలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల వృత్తులు వేరైన మన నెత్తురు ఒక్కటేనని ఇంటింటికి తిరుగుతూ బిసిల ఐక్యతపై చైతన్యం రావాలని రాష్ట్రంలోనే రాజకీయ పార్టీలు బిసి కులాల వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు జనాబా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసిలు రాజకీయంగా అనుసరించాల్సిన విధానంపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రకటించినందుకు 10 వేల మంది బిసి ప్రతినిధులతో 15న జరిగే ప్లీనరీకి నియోజక వర్గం నుండి బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీదర్, అనుపురం వెంకటేష్, బత్తిని లక్ష్మణ్, గొనపెల్లి వెంకటేష్, కోయల్కార్ నవీన్, శ్రీపల్లి రామకృష్ణ, శ్రీరామోజు కిషన్, అనుపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ రమణను పరామర్శించిన పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్



వేములవాడటౌన్, ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణను శుక్రవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పరామర్శించారు. రమణ తండ్రి ఎల్జీరామ్ ఇటీవల మరణించగా జగిత్యాలలో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాడ సానుభూతి తెలిపారు. వారివెంట వేములవాడ రూరల్ కాంగ్రెస్ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్‌గౌడ్, పొన్నం సత్యం తదితరులు ఉన్నారు.

## టిడిపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జిగా పులిరాంబాబు నియామకం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్న పులి రాంబాబు నియోజకవర్గ ఇంచార్జిగా నియామకమయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామకపత్రాన్ని రాంబాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కల్యాడపు ఆగయ్య, కరీంనగర్, చొప్పదండి, సిరిసిల్ల, హుస్నాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు గంగాధర కనకయ్య, జంగం అంజయ్య, ఆవునూరు దయాకర్‌రావు, బత్తిని శ్రీణివాస్, ఎడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతోనే నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ

**- మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్**

మల్యాల, ప్రభాత వార్త:

ప్రజల శాంతి కోసం ఎల్లప్పుడూ పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ప్రజల అప్రమత్తత సహకారంతోనే సైబర్ క్రైమ్, ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాల్యాల మండలం సమస్యాత్మకమైన రాజారంలో రోడ్డు ప్రమాదాల నివారణ, మూఢ నమ్మకాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, 100, 108 సేవలు, సైబర్ క్రైమ్, సిపిఆర్ పై అవగాహన కల్పించారు. కరీంనగర్ - జగిత్యాల ప్రధానమార్గంలో గల రాజారం గ్రామంలో అనేక రోడ్డు ప్రమాదాలతో పాటు వివాదాలు, ఘర్షణల వల్ల అనేక కేసులు నమోదు కావడంతో పాటు రౌడీషీట్ లు కూడా ఓపెన్ చేశామని, రాజారామ్ బ్లాక్ లిస్టులో ఉండడం వల్ల మునుముందు కేసులు పాలు కాకుండా ప్రజలకు, గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నామని, తమ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత రెవెన్యూ అధికారులు లేదా పోలీస్ అధికారులు సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.



అంతేకాకుండా రాజారం వద్ద అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, ప్రమాదంలో జరిగిన సందర్భంలో గ్రామస్థులు ఉన్నారని, ప్రమాదంలో జరిగిన సందర్భంలో గ్రామస్థులు వారిపై ఆవేశంతో దాడులకు పాల్పడడం సరికాదని, దానివల్ల వారిపై కూడా కేసులు నమోదు అవుతాయని, క్షతగాత్రులకు గ్రామస్థులు సహాయపడి 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, వైద్య సహాయానికి 108 కాల్ చేసి సహకరించాలన్నారు. గ్రామంలో చిన్న చిన్న కుటుంబ తగాదాలు భూముల విషయమై దాడులు ఘర్షణకు చివరికి హత్యలకు పాల్పడడం విచారకరమని, గ్రామస్థులు ఏ సమస్య అయినా అవగాహనతో సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించాలని సూచించారు. సెల్ ఫోన్ ద్వారా రుణాల పేరిట, మహిళలను సైతం టార్గెట్ చేసి వివిధ సైబర్ నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారని, వీరి పట్ల మొత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ తో పాటుగా ప్రమాదాలు నివారణ కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే ఎంతటి వారి పైన క్రిమినల్ కేసుతో పాటు పిడి యాక్ట్‌లు నమోదు చేస్తామని, దీని వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, కేసుల పాలు కాకుండా ప్రజలు శాంతితో పోలీసులతో సహకరించాలని సిఐ కేటేశ్వర్ కోరారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రమాదాలు నేరలపై పోలీస్ శాఖ 100 కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ తీగల అశోక్, ఆర్ అండ్ బి ఏఈ జగదీశ్వర్, రాజారం గ్రామ సర్పంచ్ ఎడపల్లి సుగుణ, నాయకులు అశోక్, సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, ఉప సర్పంచ్ పిట్టల శ్రీనివాస్, మండల వైద్యాధికారి మౌనిక, పోతారం పల్లె దవాఖానా వైద్యాధికారి రాధా, ఏఎన్ఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా వినయ్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా కటకం వినయ్ ను నియమించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు వినయ్ ను నియమించినట్లు చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ తెలిపారు. ఈ మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తితిదే నిధుల మంజూరు

మల్యాల, ప్రభాత వార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారంలో భాగంగా తెలంగాణలోని పలు దేవాలయాల నిర్మాణం మరమ్మత్తులు అభివృద్ధికై నిధులు మంజూరు చేస్తుందని టిటిడి ఇన్స్పెక్టర్ ఎం. రామనాథం అన్నారు. గురువారం ఆయన మల్యాల మండలం విఆర్‌కె కాలేజీ సమీపంలో గల హనుమాన్ దేవస్థానం, మల్యాలలోని శివాలయాన్ని సందర్శించి ఇక్కడ అవసరమైన మౌళిక వసతులు ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సి న పనులపై ఆయన సమీక్షించారు. అనంతరం ఆయన మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ తో కలిసి ప్రభాత వార్తతో మాట్లాడారు. చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే రవి శంకర్ ఆలయాల అభివృద్ధికి నిధులకు కోరగానే టిటిడి కోటి 50 లక్షల నిధులు మంజూరు చేసిందని, నియోజకవర్గంలో 15 ఆలయాలకు నిధులు మంజూరు కాగా మల్యాల మండలంలో రెండు ఆలయాలకు 10 లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఆయా దేవస్థానాలలో చేపట్టాల్సి న అభివృద్ధి పనులపై పూర్తి నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మల్యాల మండలంలో రెండు గుడులను సందర్శించి అక్కడి స్థితిగతులను పరిశీలన జరిపి నివేదిక తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ తో పాటు మల్యాల పంచాయతీ కార్యదర్శి గుండేటి రవీందర్, శివాలయం ఆలయ కమిటి నిర్వాహకులు మిట్టపల్లి లక్ష్మినారాయణ, దూస నాగభూషణం, డైరెక్టర్ బట్టు విజయ్ పాల్గొన్నారు.



## సాయి చందు సతీమణి రజనీకి వేర్ హౌజ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ప్రకటించడం అభినందనీయం

జమ్మికుంట, ప్రభాత వార్త:

సుమారు రెండు దశాబ్ధాల పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన రాత, మాట, కాలుకు గజ్జె కట్టి గంతులేస్తు పాట పాడి ఆంధ్ర పెత్తందారులు గుండెల్లో గుబులు పుట్టించి స్వరాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసి పడేలా చేసిన వీరుడు సాయి చందు, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత, ఆయనను ప్రజా కవిగా, గాయకుడిగా కాకుండా రాజకీయంగా ఉన్నతంగా ఉండాలని గొప్ప సంకల్పంతో సిఎం కేసీఆర్ గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ గా నియమించారు. చైర్మన్ అయినప్పటికి ఆయన స్థాయిని మరవకుండా సిఎం కేసీఆర్‌కి, కేటిఆర్ కి, కవిత కి అత్యంత నమ్మకమైన ప్రియ శిష్యులుగా ఉంటూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలంగాణ ప్రజలను సభలు, సమావేశాలలో ఆయన మాట పాటల ద్వారా తెలియజేయడంలో ప్రధాన భూమిక పోషించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం బిఆర్ఎస్ పార్టీకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని తన మరణం బాధాకరమని అన్నారు. సాయి చందు కుటుంబం పుట్టేడు దుఖంతో శోకసముద్రంలో మునిగిపోయిన వారికి అండగా నిలవాలని సిఎం కేసీఆర్ సాయి చందు సతీమణి రజినీకి వేర్ హౌస్ చైర్మన్‌గా, వారి కుటుంబానికి ఒక కోటి యాభై లక్షలు, సాయి చందు తల్లిదండ్రులకు కూడా 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం తెలంగాణ కవులు, కళాకారులు, కళాభిమానులు, రచయితలు, మేధావులే కాకుండా తెలంగాణ ప్రజలు హర్షించే విధంగా నిర్ణయం తీసుకోవడాన్ని హర్షం వ్యక్తం చేశారు.

## కోవర్టులను సహించేది లేదు

**- సమ్మిరెడ్డికి షోకాజ్ నోటిస్ జారీ**

**-మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేసే విధంగా కోవర్టు రాజకీయాలు చేస్తే సహించేది లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో గురువారం మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ పై విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశం పై శుక్రవారం జమ్మికుంట మండల కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీలో చీలికలు వచ్చే విధంగా మాట్లాడిన సమ్మిరెడ్డి పై అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, పిఏసిఎస్ చైర్మన్ సంపత్, ఇతర బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు రాష్ట్రంలో లేదు



మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని సంక్షేమ పథకాల్లో దేశంలోకే తెలంగాణ ప్రథమసస్థానం లో ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గడప గడపకు పాదయాత్రలో భాగంగా శుక్రవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని గంట్లకుంట,, ధన్వాడ గ్రామపంచాయితీ పరిధిలోని కిష్టంపేట గ్రామంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం పేద,ధనిక తేడా లేకుండా అందరికి పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్, రైతు బంధు, రైతు భీమా, రైతులకు ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో అబివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లలో ముందుకు నడిపిస్తున్నాడని వచ్చే ఎన్నికల్లో మరో సారి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ప్రతి ఒక్కరు నిలబడాలని ఆయన కోరారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు చేయనుండటంతో శనివారం విద్యుత్ సరఫర నిలపివేయబడుతుందని విద్యుత్‌శాఖ ఏఇ మల్లయ్య తెలిపారు. శనివారం ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు విదు య్త్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెను మరింత ఉధృతం చేస్తాం

**- సిఐటియుసి కార్యదర్శి జ్యోతి**



మంథని - ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమ స్యలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపిడివో కార్యా లయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. వీరికి సిఐటియు ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు నిరంతరం కష్టపడుతుండటంతోనే పల్లె ప్రగతి, హరితహారం అవార్డులు దక్కుతున్నాయన్నారు. అవార్డులు తీసుకుంటూ కార్మికులను విస్మరించటం భావ్యంకాదన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన పంచాయతీ కార్మికులను విస్మరించకూడదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటి సభ్యుడు బూడిద గణేష్, కారోబార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఆశోక్, నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేశ్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనపై ప్రజలు అసంతృప్తి..

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని ఇందిరానగర్, భరత్‌నగర్, మల్లాపూర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా పండుగలో పార్టీ జాతీయ జెండాను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇచ్చి, రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ ఆగం చేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగింది కానీ అభివృద్ధి ఎక్కడా జరగలేదని ఎద్దేవా చేశారు. ఊరికో బెల్టుషాపు తెరిచి యువతను మద్యానికి బానిసలను చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల రాష్ట్ర ప్రజలకు విశ్వాసం కలుగుతుందని, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభయహస్తం, పావలా వడ్డీ రుణాలు, రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం వంటి మరెన్నో పథకాలు అమలు చేస్తామన్నారు. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, పెన్షన్ 4 వేలను ఇంట్లో అర్హులందరికీ వర్తింపజేస్తామన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మార్పు కోరుతున్నారన్నారు. ఆ మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యమని విశ్వసిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, మండల నాయకులు శ్రీకాంత్‌గౌడ్, పొన్నాల పర్శరాం, మునిగల రాజు, ఆరెపల్లి బాలు, బాలసాని శ్రీనివాస్, లింగారెడ్డి, ఎడ్ల తిరుపతి, భరత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల స్థానంలో పోటీ కార్మికులను పెట్టడాన్ని మానుకోవాలి

**- ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలి - సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 2వ రోజుకు చేరుకుంది. తంగళపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద కార్మికుల సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారుల చేత గ్రామపంచాయతీలలో పోటీ కార్మికులను పెట్టి కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నిస్తూ కార్మికులకు బెదిరింపులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల డిమాండ్లపై జేఏసీ నాయకులకు చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించి కార్మికుల సమ్మెను విరమింపజేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ప్రతిఘటన పోరాటాలకు కూడా గ్రామపంచాయతీ కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, కార్యదర్శి లింగంపల్లి కృష్ణవేణి, కోల చంద్రయ్య, కంసాని రవీందర్, తిరుపతి భూమయ్య, రాజు, దుర్గయ్య, అనిల్, ప్రసాద్, స్వామి, మండలంలోని అన్ని గ్రామాల



# ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ యొక్క అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు విచారణకు స్వీకరించకుండా తిరస్కరించడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తంగళపల్లి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ వేసిన స్టేను హైకోర్టు స్వీకరించకపోవడం చాలా దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, నేరెల్ల నరసింగంగౌడ్, లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, పొన్నాల పర్శరాం, భరత్‌గౌడ్, ఆరెపల్లి బాలు, బాలసాని శ్రీనివాస్, ఎడ్ల తిరుపతి, గుగ్గళ్ల అభినయ్‌గౌడ్, ఎండీ మజీద్, పయ్యావుల శ్రీకాంత్, కూతురి హరీష్, బండి యోగి, ఎండీ సలీం, ఎండీ కలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద మందులతో దీర్ఘకాలిక వ్యాధులు నయం



**వేములవాడ, ప్రభాతవార్త :**
వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ నీరజ తెలిపారు. శుక్రవారం ఎదురుగట్లలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యురాలు నీరజ మాట్లాడుతూ కీళ్ల నొప్పులు, చర్మ రోగాలు, కిడ్నీ సమస్యలు, జీర్ణకోశ, షుగర్, పక్షవాతం, ఎలర్జీ, ఆస్తమా వ్యాధులకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా వైద్యం ఒక ఆయుష్‌లోనే అందుబాటులో ఉంటుందన్నారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి పైగా పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి ఎస్ఎన్‌వో, శ్రీలత ఏఎన్ఎం, పాల్గొన్నారు.

# అనుపురంలో డ్రైడే

**వేములవాడ, ప్రభాతవార్త :**
స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా అనుపురం గ్రామంలో ప్రత్యేకాధికారి ఆకుల శ్రీనివాస్ గ్రామంలోని ఇండ్లలో నిల్వ ఉన్నటువంటి నీటిని గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా తొలగిస్తూ శుక్రవారం డ్రైడే నిర్వహించారు. మురికి నీరు నిల్వ వల్ల దోమల ద్వారా జ్వరం, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న పిచ్చిమొక్కలను పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించారు. అంగన్వాడీలు, మురికి కాలువల నిర్వహణ చెత్త నిర్వహణ అనేది



సక్రమంగా ఉండాలని ఆయన ప్రజలకు వివరించారు. మురికి కాలువల ముగింపు దగ్గర కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్వహణ ఏవిధంగా ఉన్నదో పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ నిర్వహించే వివిధ రికార్డులను పరిశీలించి కార్యదర్శికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీవాణి ఉన్నారు.

# చందుర్తి మండలంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ ఉపాధ్యాయులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఇంటిముందు వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కుళాయిలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు.

# గ్రామపంచాయతీ నిధులతో పాఠశాలలో బోర్ వేసిన సర్పంచ్ బైరి శ్రీవాణి



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్(గురుకుల) పాఠశాలకు సర్పంచ్ బైరి శ్రీవాణి గ్రామపంచాయతీ నిధుల నుండి బోరును మంజూరు చేసి శుక్రవారం బోరు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న నీటి కొరతను తీర్చడానికి బోరు వేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ సమస్య లేకుండా చూడడమే మా కర్తవ్యం అని తెలిపారు. అనంతరం బోరు వేసిన సర్పంచ్‌కు గురుకుల పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, ఉపసర్పంచ్ సాయిరాం, వార్డు సభ్యులు రాజేష్, మహేందర్, ఎంపిటిసి ప్రసూనా నర్సయ్య, కార్యదర్శి సలీం, స్కూల్ ప్రిన్సిపాల్ శకుంతల, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో రైతుల మేలు కోరే ఏకైక వ్యక్తి కేసీఆర్

**- ఎంపీపీ పడగల మానస**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో బాల్‌రెడ్డి అనే రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు రాగా శుక్రవారం ఆ రైతు యొక్క వ్యవసాయ క్షేత్రంలో ఎంపీపీ పడగల మానస రాజుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు దాదాపు మూడు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. దేశంలో రైతు మేలుకోరే ఏకైక వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యెడ ఎల్లవ్వ నాంపల్లి, ఎంపిటిసి కుంటయ్య, బిఆర్ఎస్ నాయకులు కుర్మ రాజన్న, హార్టికల్చర్, ఏఈ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ శక్తి రంగంలో విప్లవాత్మక మార్పు

**- స్వచ్ఛమైన నిరంతర విద్యుత్ సేవ కార్యక్రమాల్లో సెస్ కృషి అభినందనీయం**

**- అర్బన్ మండల సెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :**

తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ శక్తి రంగంలో విప్లవాత్మక మార్పు చోటుచేసుకుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. నూతన అర్బన్ సెస్ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 52 ఏళ్ల చరిత్ర కలిగిన సెస్ సహకార సంస్థకు రాబోయే మరో 50 ఏండ్ల వరకు అవసరమైన నూతన సంస్కరణలు చేయాల్సిన సవాళ్లు మన ముందు ఉన్నాయని వాటిని అధిగమించే విధంగా మన మంత్రి కేటీఆర్ గొప్పగా సహకరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్‌శక్తి రంగంలో విప్లవాత్మకైన మార్పులు తీసుకొచ్చి 9 ఏండ్లలోనే విద్యుత్‌శక్తిని ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్నామంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యదక్షతకు నిదర్శనమన్నారు. రైతుకలు నిరంతరం ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందిస్తూ రివర్స్ పంపింగ్ ద్వారా చుక్క వర్షం పడకున్నా మిడ్ మానేరులో 25 టిఎంసిల నీరును పెట్టుకున్నామంటే తెలంగాణ వస్తే ఏం వచ్చిందో అర్థమవుతుందన్నారు. సెస్ సంస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని చూస్తున్న పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సెస్ ఎండీ రామకృష్ణ, ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, జడ్పీటీసీ మ్యాకల రవి, వైస్ ఎంపీపీ ఆర్‌సిరావు, సర్పంచ్ స్వయం ప్రభ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, రాజు, ఫ్యాక్స్ చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచిరణ్‌రావు, ఆకుల దేవరాజం, ఆకుల గంగారాం, పొన్నాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి

**- బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

బహుజన సమాజ్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం ఈ నెల 13 గురువారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా సన్నాహక సమావేశాలలో భాగంగా తంగళపల్లి మండలం పద్మనగర్‌లో మండల ఇంచార్జి గుండు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్ హాజరై మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎస్సీ బీసీలను ఓట్లేసే యంత్రాలుగానే పరిగణిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాజకీయ చదరంగాన్ని ప్రారంభించారని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను రాజ్యాధికారం అనే ఆలోచనకు దూరం చేస్తున్నాయని వెల్లడించారు. ఇకనైనా బహుజనవర్గాల్లోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువత, విద్యార్థులు, విద్యావంతులు, మహిళలు, రాజకీయంగా జాగృతం కావాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ పార్టీ నుండి 70 సీట్లను బీసీలకు కేటాయించడానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మించబడిన బహుజన సమాజ్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలపరిచేందుకు ఇకనైనా కార్యకర్తలు మేల్కొనాలని పిలుపునిచ్చారు. బహుజన వర్గాలు రాజ్యాధికారానికి చేరకుండా కుయుక్తులు పన్నుతున్న బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు రానున్న ఎన్నికల్లో ఓటుద్వారా బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేర్గు రాజు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తడక భాను, ఉపాధ్యక్షులు చిట్టిపెల్లి నరేందర్, వంతడ్పుల కిషన్, సగ్గుపాటి శంకర్, మెరుగు భాస్కర్, వెలగొండ కృష్ణ పాల్గొన్నారు.

## వేములవాడ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, వేములవాడ తనకు కన్నతల్లిలాంటిదని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ పట్టణంలో మున్నూరుకాపు కులబాంధవుల ఆహ్వానం మేరకు మత్తడి పోచమ్మ బోనాల పండుగకు హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్య బోనాలు జరిగేది ఒక్క వేములవాడలో మాత్రమేనన్నారు. రాజన్న గుడిని అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు మొదటిది ఆలయ విస్తరణ, గుడి చెరువు నిండు కుండలా చేసుకున్న తర్వాత బద్దిపోచమ్మ దేవాలయ అభివృద్ధి చేస్తున్నామన్నారు. 20 కోట్లతో బద్దిపోచమ్మ దేవాలయానికి ఎకరం స్థలం సేకరించామని వచ్చే వారంలో 10 కోట్లతో బోనాల మండపం నిర్మాణానికి మ ంత్రి కేటిఆర్ భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. వేములవాడ ఒకప్పుడు రాజధానిగా ఉండే దేవాలయాన్ని చాళుక్యులు కట్టించారు. ఇది వాస్తవం ఇదంతా మన దేవాలయంలో శిలాశాసనంపై చెక్కి ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన దేవాలయాలు మన సాంస్కృతిలో విశిష్ట స్థానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న శివసేనారెడ్డి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారివెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మపురి శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, కనికరపు రాకేష్, లింగంపల్లి కిరణ్, బాలు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ అనర్హత స్టే నిరాకరణపై కాంగ్రెస్ నిరసన



**వేములవాడ, ప్రభాతవార్త :**

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు విచారణకు స్వీకరించకుండా తిరస్కరించడాన్ని నిరసిస్తూ శుక్రవారం వేములవాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ బ్రిడ్జి ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూసేత సహించేది లేదన్నారు. గుజరాత్ కోర్టులు బిజెపి కార్యాలయాలు అయినాయని ప్రజలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ యువత అంతా రాహుల్‌గాంధీవైపు ఉన్నారని రాహుల్‌గాంధీని ఎవరూ ఏమి చేయలేరన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఒంటరి కాదని రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలందరూ ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర అశేష స్పందన రావడం వల్ల బిజెపి ప్రభుత్వం జీర్ణించుకోలేక రాహుల్ గాంధీని ఇబ్బంది పెట్టడం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన ఆది మల్లయ్య గల్ఫ్ దేశమైన దుబాయ్‌లో పదిరోజుల క్రితం గుండెపోటుతో మరణించగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మనోహర్‌రెడ్డి వెంట మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, మాజీ సర్పంచ్ గంద్ర లక్ష్మణ్‌రావు, నాయకులు ఏనుగుల పర్శరాములు, ముద్దాల తిరుపతి, బురక పర్శరాం, తొత్తల రమేష్, కట్ల రాకేష్, ఆవారి లక్ష్మీరాజం, దేశవేని శ్రీనివాస్, పల్లికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన గ్రామపంచాయతీ కార్మికుల నిరాహార దీక్షలు



**చందుర్తి, ప్రభాతవార్త :**

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు గురువారం చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెలకు 19 వేలు వేతనం ఇవ్వాలని, మృతిచెందిన కార్మికులకు పది లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. లేనిచో ఆందోళనను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల బాధ్యులు గంధం ప్రదీప్, మామిండ్ల నరేష్, వాసం కిరణ్ కుమార్, కొమ్ము చరణ్, రుద్రంగి మండల బాధ్యులు కాదాసు లక్ష్మీనర్సయ్య, పోతు రాజేశం, ఎనగందుల రాజయ్యతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. కార్మికులకు జిల్లా నాయకులు తిరుపతి సంఘీభావం ప్రకటించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన ఆది మల్లయ్య అనారోగ్యంతో దుబాయిలో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీ చైర్‌పర్సన్, రాష్ట్ర బిజెపి నాయకురాలు తుల ఉమ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బిజెపి నాయకులు సుధాకర్, సతీష్, అంజి, మధు యాదవ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అసత్యపు, అబద్ధ ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్

**వేములవాడ, ప్రభాతవార్త :**

ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో అసత్యపు, అబద్ధపు ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన తోట గణేష్ అనే వ్యక్తి ఇతరుల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో అబద్ధపు పోస్టు పెట్టినందున అట్టి వ్యక్తిపై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా వీడియోలు, ఫోటోలు, మెసేజ్‌లు, వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసిన వ్యక్తుల మీద గ్రూప్ అడ్మిన్ల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్లపై ఎమ్మెల్యే మౌనం వీడాలి

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట

పెద్దపల్లి, ప్రభాతవార్త.

డబుల్ బెడ్‌రూం ఇండ్లపై ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మౌనం వీడాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట అన్నారు. ఎలిగేడు మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తు దారులతో శుక్రవారం ధర్నా నిర్వహించారు. తహశీల్దార్‌కు డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తు దారులతో కలిసి వినతి పత్రాన్ని, మండలంలోని వివిధ గ్రామాల పేద ప్రజల నుంచి స్వీకరించిన 1100పైచిలుకు దరఖాస్తులను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంల హామీ నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. 9 సంవత్సరాలు పూర్తయిన ఒక్కరంటే ఒక్క పేదవాడికైనా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని, కానీ కెసిఆర్ గజ్వేల్ నియోజక వర్గంలో, సిద్దిపేట, సిరిసిల్లనియోజక వర్గాలలో వేలకు వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి అక్కడి ప్రజలకు ఇవ్వటం జరిగిందని, మరి పెద్దపల్లి నియోజక వర్గం ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చేంత వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటం కొనసాగిస్తుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు ఇళ్ల నిర్మాణానికి



5లక్షలు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సమ రాజేశ్వర్ రెడ్డి, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, నూగిల్ల మల్లయ్య, అర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, దుగ్యాల సంతోష్ రావు, నరహరి, సుధాకర్ రెడ్డి, కొరకంటి వెంకటేశ్వర్ రావు, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, చిలుక సతీష్, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎస్‌కె.అక్బర్ అలీ, సయ్యద్ మసర్థ్, అమ్ముల రాయమల్లు, కొండ తిరుపతి, పెద్దపల్లి దేవరాజు, రమేష్‌బాబు, రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంట్ సభ్యత్వానికి ఆరు సంవత్సరాల అనర్హత వేటు వేయడంపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు విచారణకు స్వీకరించకుండా తిరస్కరించడం పట్ల మోడీ రాజకీయ కక్ష సాధింపు ఉందని ఆరోపిస్తూ మోడీ దిష్టిబొమ్మను దహనం చేశామని తెలిపారు. భారత్ జోడో యాత్రలో ప్రజల్లో పెరిగిన ఆదరణ చూసి ఓర్వలేక ఏదో ఓ విధంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతను దూరంచేయాలనే కుయుక్తులు పన్ని తనపై అనర్హత వేటు వేశారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బిజెపికి కర్ణాటకలో పట్టినగతే ఎన్నికల్లో జరుగనున్న ప్రతీ రాష్ట్రంలో పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్, పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, సీనియర్ నాయకులు వెల్మూలరాంరెడ్డి, ఆరుట్ల మహేందర్ రెడ్డి, రంజాన్ నరేష్ తదితరులున్నారు.

# నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సర్చ్

## - మంథని సిఐ గడిగొప్పుల సతీష్

రామగిరి, ప్రభాతవార్త.

నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరుగుతుందని మంథని సిఐ గడిగొప్పుల సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండలటంలోని బేగంపేట గ్రామంలో తెల్లవారుజామున రామగిరి ఎస్‌ఐ కటికె రవి ప్రసాద్‌తో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించి, ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు లేని ద్విచక్ర వాహనాలతోపాటు నాటు సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ గడిగొప్పుల సతీష్ మాట్లాడుతూ ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పకుండాధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. చాలా మంది యువత ఆన్‌లైన్ మోసాలకు బలవుతున్నారని, ప్రతీ ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలని అన్నారు. గంజాయి పదార్థాలకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. గుడుంబాకు బానిసై ఇంటి పెద్ద మృతి చెందితే కుటుంబం వీధి పాలై తీవ్ర



ఇబ్బందులకు గురవుతారని అన్నారు. నాటు సారా తయారీకి పాల్పడుతున్న వారు ఎవరైనా ఉంటే గుర్తించి తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఃఐ ఆది మధుసూదన్ రావు, కందుల రాణి, రామగిరి ఎస్‌ఐ పురుషోత్తం, దివ్య గౌడ్, ఎక్సైజ్ ఎస్‌ఐ సాయిరాం, ఎఎస్‌ఐ మల్లయ్య గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ మోడీ సభను విజయవంతం చేయండి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



నేడు వరంగల్‌లో తలపెట్టిన బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా నాగపూర్-విజయవాడ పనులు, కరీంనగర్-వరంగల్ నాలుగు లైన్ల జాతీయ రహదారి పనులు, 360 కోట్ల రైల్వే వ్యాగన్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాప్ శంకుస్థాపనలకు విచ్చేస్తున్న మోడీకి ఘన స్వాగతం పలికి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సొదరి మహేందర్, లంక శంకర్, అల్లంకి రాజన్న, భూసారపు సంపత్ తదితరులున్నారు.

# ఉద్యమకారులకు రూ.20వేల పెన్షన్ అందజేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.20వేల పెన్షన్ ప్రతీ నెల అందజేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రూపు రెడ్డి సునీత రెడ్డి అన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేసిన విధంగా తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షురాలు




పోతు జ్యోతి రెడ్డిల సూచన మేరకు వినతి పత్రాల సమర్పణలో భాగంగా సునీతా రెడ్డి ఆధ్వర్యంలో ఎలిగేడు మండలం నారాయణపల్లి గ్రామ సర్పంచ్ మాడకొండాల్ రెడ్డికి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఉచిత బస్సు, రైలు పాస్‌లను ఇవ్వాలని, ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమ యోధులుగా ప్రకటించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు, వడ్డీ లేని రుణాలు, ప్రభుత్వ పథకాలలో 20శాతం వాటా కేటాయించాలని, నామినేటెడ్ పదులు కలిప్పించాలని, వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమ మహిళలు కొత్తి రెడ్డి రమాదేవి, చింతిరెడ్డి, మణెమ్మ, లక్ష్మి, సబ్బు బుచ్చమ్మ, చొప్పరి పద్మ,సబ్బు శ్రీలేఖ తదితరులున్నారు.

# పోగొట్టుకున్న ముబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దొంగిలించబడ్డ లేక పోగొట్టుకున్న ముబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని గోదావరిఖని టూటౌన్ సిఐ నూరం వేణుగోపాల్ అన్నారు. పోతనకాలనీకి చెందిన సల్ల సతీష్ పోతనకాలనీ నుంచి యైటింక్లయిన్‌కాలనీకి వెళ్లే దారిలో 15వేల రూపాయల విలువ గల తన ముబైల్ ఫోన్‌ను పోగొట్టుకోగా, గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదుచేసి ఫోన్‌ను గుర్తించారు. ఈ మేరకు ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడు సల్ల సతీష్‌కు గోదావరిఖని టూటౌన్ సిఐ నూరం వేణుగోపాల్ చేతుల మీదుగా అందించారు. పోగొట్టుకున్న ముబైల్ ఫోన్‌ను తిరిగి అప్పగించినందుకు పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఐ 2 అఫ్జలుద్దీన్, ఎస్‌ఐ ఎం.చంద్రశేఖర్ తదితరులున్నారు.

# ప్రతీ ఒక్కరూ మొక్కలునాటాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని సుల్తానాబాద్ సిఐ క్రరె జగదీష్ అన్నారు. పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంక్ పదవ వార్షికోత్సవం సందర్భంగా బ్యాంక్ మేనేజర్ అంతటి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలు మొక్కలను సిఐ జగదీష్, ఎస్‌ఐ విజయేందర్ చేతుల మీదుగా నాటించారు. బావితరాలకు మొక్కలు ఎంతో ఉపయోగపడుతాయని, చెట్ల పెంపకంతో గ్రామాలు, పట్టణాలు



సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. అనంతరం అల్ఫోర్స్ పాఠశాలలో డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ అశోక్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఐల రమేష్, బ్యాంక్ సిబ్బంది ఏరుకొండ తిరుపతి, గుండ రమేష్, మౌనిక, వరలక్ష్మి, కుమార్ తదితరులున్నారు.

# తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు...

మానకొండూర్,ప్రభాత వార్త:

అతి చిన్న వయస్సులోనే ఘన కీర్తి సంపాదించిన మలి దశ ఉద్యమకారుడు ,గాయకుడు రాష్ట్ర గిడ్డంగు చైర్మన్ సాయి చందు ఆకాల మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు.తన కుడి భుజమైన సాయి చందు మరణం తన హృదయాన్ని ఎంతగానో కలిసివేసిందని బాధతప్త హృదయంతో భావోద్వేగానికి గురైయ్యారు.శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.2001 నుండి తెలంగాణ ఉద్యమ పోరాటంలో తనకు వెన్నుదన్నుగా నిలిచి తన పాటలో పాటై గొంతులో గొంతై ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి స్వరాష్ట్ర సాధనలో ఎంతో కృషి చేసిన ఘనత సాయి చందుదన్నారు.నాలుగు కోట్ల గొంతు మూగబోయిందన్నారు.ఆయన మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరనీలోటని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లడానికి ఎంతో కృషి చేశారన్నారు.రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్గా,ఎమ్మెల్యేగా సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యక్రమాలు,పార్టీ కార్యాక్రమాలకు హాజరుకాలేని సమయంలో సాంస్కృతిక కార్యాక్రమాలతో ప్రజలను చైతన్యపరిచిన సాయి చందు లేనిలోటును తీర్చలేనిదని అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్పదవిని పూర్తిగా అనుభవించక ముందే మరణించడం భాదకరమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేసిన సాయి చందు కుటుంబానికి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం ప్రకటించి,రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పోరేషన్ చైర్మన్ గా సాయి చందు పదవిని తకన సతీమణీ రజితను నియమించినందుకు కళాకారుల తరుపున రసమయి బాలకిషన్ సీయం కేసీఆర్ మంత్రి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ కుటుంబానికి ఆర్థక సహాయం అందించడం చాలా సం.తోషకరమన్నారు.ఇరు కుటుంబాలకు రాష్ట్ర ఎమ్మెల్యేల ఒక నెల వేతనం ఒక్కో కుటుంబానికి కోటీ 50లక్షలు చొప్పున అందిస్తున్నామని రసమయి తెలిపారు.హైదరాబాద్లో ఈ నెల 9న సాయి చందు దశదినకర్మ బీఆర్ఎస్ పార్టీ తరుపున నిర్వహించడం జరుగుతుందని సాయి చందు అబిమానులు ,టీఆర్ఎస్ పార్టీ అబిమానులు హాజరుకావాలని రసమయి కోరారు.ఈ కార్యాక్రమంలో మానకొండూర్,శంకరపట్నం జెడ్పిటీసీ లు తాళ్ళపల్లి శేఖర్గౌడ్,లింగంపల్లి శ్రీనివాస్రెడ్డి,నాయకులు పిట్టల మధు,ఉండింటి సామ్సన్,నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ క్రమబద్దీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా భూ క్రమబద్దీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు,రెవెన్యూ అధికారులు,తహాశీల్దార్లతో వీడియో సమావేశం నిర్వహించి జీవో 58,59,76,118 క్రింద భూ క్రమబద్దీకరణ ,ధరణి పెండింగ్ ధరఖాస్తులు,ధరణిలో నూతన ఆప్షన్లపై సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష,రెవెన్యూ అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ,జీవో 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో రూ.10 లక్షలు కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని,వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు.జీవో 59 క్రింద లక్ష రూపాయలు లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసులు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్దీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని,లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.జీవో 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్దిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్దం చేశామని,వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉన్నాయని,వాటిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్లకు సూచించారు.భూముల క్రమబద్దీకరణ కటాఫ్ తేదినీ 2 జూన్ 2020కు పొగడిస్తూ జీవో 58,59,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించిందని,జీవో 58 కింద 1,20,357,జీవో 59 కింద 57,661,జీవో 76 కింద 11,810 దరఖాస్తులు వచ్చాయని,వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేయాలని,నెలరోజుఉల వ్యవధిలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.జీవో 118 కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు.దరణి మాడ్యూల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లను ఆయన సూచించారు.భూ సమస్యల పరిష్కారం కోసం దరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తీసుకువచ్చామని,ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న,చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు.ఆర్ఎస్ఆర్ నవీకరణ కోసం ముందస్తుగా 5 ఎకరాలపై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మిస్సింగ్ సర్వే నెంబర్లు,విస్తీర్ణం సవరణలను ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులతో మాట్లాడుతూ జీవో 58,59,76,118 క్రింద దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీవో మాధురి,కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున,వివిధ మండలాల తహాశీల్దార్లు,రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

లిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల వెంకట్రావు 36 అనే వ్యక్తి తన పొలం వద్ద అనుమానస్పందంగా మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం మృతుని తండ్రి హనుమంతరావు మొదటి భార్య చనిపోవడంతో సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన విజయని రెండో వివాహము చేసుకున్నాడని ఈమెకు ఒక కుమార్తె సంగీత ఉందని తెలిపారు. హనుమంతరావు పేదు మీద ఉన్న 6 ఎకరాల భూమిలో వెంకట్రావుకు రెండున్నర ఎకరాల భూమిని 11 సంవత్సరాల క్రితం రిజిస్ట్రేషన్ చేయించాడని మూడున్నర ఎకరాల భూమి హనుమంతురావు పేరు మీదనే ఉందని ఆయన చనిపోయిన తర్వాత మాకు వారసులు ఎవ్వరూ లేరని దుగ్యాలు విజయ,దుగ్యాల గోపాలరావు,తానుపర్తి మహిపాల్రావుల సహకారంతో పట్టా చేసుకొందని ఈ విషయంలో ఇరువర్గాల మధ్య గొడవలు జరగగా సివిల్ కోర్టులో తీసివేయడం జరిగింది అన్నారు. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ చేసిన పరిష్కారం కాలేదని గురువారం మృతుడు కరీంనగర్ నుండి తన పొలం దున్నివ్వడానికి శివపల్లికి వచ్చి రాత్రి కావడంతో శివపల్లిలోని తన ఇంటిలోనే ఉండి రాత్రి 9 గంటల 30 నిమిషాలకు తన భార్యకు ఫోన్ చేసి రుపు నాటు వేద్దామని నువ్వు రా అని తెలుపగా ప్రొద్దున మృతుని భార్య ఫోన్ చేయగా ఫోన్ ఇంతకు లిఫ్ట్ చేయకపోవడంతో తన పక్క పొలం వాళ్లకు ఫోన్ చేయగా వారు వెళ్లి చూడా పొలములో బోర్ల పడి ఉండడం గమనించి తన భార్యకు ఫోన్ చేయగా కరీంనగర్ నుండి వచ్చి చూడగా తన భర్త అనుమానాస్పందంగా మృతి చెందాడని,పైన ఉన్న వ్యక్తులపై నాకు అనుమానం ఉందని నాకు న్యాయం చేయాలని కోరారు. సంఘటన స్థలానికి సుల్తానాబాద్ సిఐ జగదీష్ వచ్చి పరిశీలించారు. మృతులు భార్య సమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్ఐ ఏ.వెంకటకృష్ణ తెలిపారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన హోంగార్డు శంకర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

స్థానిక పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న శంకర్ నిరుపేదలైన ముగ్గురు విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు వితరణ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు వారి ఆధ్వర్యంలో చేసిన సేవలను చూసి తనవంతుగా తన శక్తి మేరకు నిరుపేద విద్యార్థులకు సహాయం చేయాలనుకున్న శంకర్ నిరుపేదలైన విద్యార్థులను గుర్తించి వారికి సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యాభిమాని అయిన హోంగార్డు శంకర్ నిరుపేద విద్యార్థులకు సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు హోంగార్డుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ బూత్ కమిటీల నియామక సమావేశాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో మండలంలోని తెర్లుమద్ది, తుర్కపల్లి, ఆవునూర్, రామలక్ష్మణపల్లె, కొండాపూర్, రాంరెడ్డిపల్లె గ్రామాల్లో బూత్ కమిటీల నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బోంపల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, ఫ్యాక్స్ చైర్మన్ తన్నీరు బాపు రావు, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, లక్కారం, ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్పిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమదాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మూడుఫోన్లు స్వాధీనం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో సెల్ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు వారు పోగొట్టుకున్న మూడు ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి, రికవరీ చేసి వారికి అప్పగించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే పోగొట్టుకున్న ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ తెలుపుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు మండల ప్రజలకు సూచించారు. సెల్ఫోన్ పోగొట్టుకొని తిరిగి పొందిన వారు పోలీస్ వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు.

# రేషన్ బియ్యం కోసం ప్రజల పరేషాన్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని చౌక ధరల దుకాణాల్లో రేషన్ బియ్యం సరఫరా మొదలు కాకపోవడంతో నిరుపేదలు రేషన్ షాపుల చుట్టూ తిరుగుతూ బియ్యమెప్పుడు ఇస్తారో తెలియక ప్రజలు పరేషాన్ అవుతున్నారు. ఏడవ తేదీ దాటినా ప్రజా పంపిణీ వ్యవస్థ మొదలు కాక చిన్న చితకా, బీద బిక్కి, కూలీ నాలీ చేసుకునే నిరుపేద ప్రజలు ఏ పూటకాపూట బియ్యం కొనుక్కొని తింటూ ఎప్పుడు రేషన్ బియ్యం పంపిణీ చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఇట్టి విషయమై డిఎస్ఓ జితేందర్ రెడ్డిని ఫోన్లో వివరణ కోరగా, టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఈ నెలలో జిల్లాలో ఇంకా ఎక్కడా ప్రజా పంపిణీ వ్యవస్థ మొదలు పెట్టలేదని పదవ తేదీ తర్వాత రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఏది ఏమైనా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్నదే ఒక బియ్యం, ఆ బియ్యం కూడా నిరుపేదలకు సమయానాకి ఇవ్వకపోతే సామాన్యుడి కుటుంబ పరిస్థితి ఏంటని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# తుది మెరుగులు దిద్దుకుంటున్న 1200 డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రణాళిక

**- వేములవాడ పట్టణ అభివృద్ధిపై కలెక్టర్ అనురాగ్ జయంతితో ఎమ్మెల్యే సమీక్ష**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడలో 1200 డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రణాళిక తుది మెరుగులు దిద్దుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధిపై కలెక్టర్ అనురాగ్ జయంతితో శుక్రవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు సమీక్ష నిర్వహించారు. పట్టణంలో మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజ్, జంక్షన్ల సుందరీకరణ, వచ్చేవారం మంత్రి కేటిఆర్ పర్యటనకు సంబంధించి సన్నాహాలు తదితర సమస్యలపై ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్ అజయ్, యాచమనేని శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు చర్చించారు. ప్రధానంగా 1200 మందికి ఇండ్ల పట్టాలు, గృహ నిర్మాణాలకు సంబంధించి విధి విధానాలను రూపకల్పన చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విధి విధానాలు దరఖాస్తు ప్రక్రియ అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డీవో పవన్ కుమార్, జిల్లా గృహ నిర్మాణ ఇంచార్జి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఈఈ సాంతయ్యలు పాల్గొన్నారు.



# బిజెపి డ్యామేజ్‌ను కంట్రోల్ చేసుకునేందుకే ప్రధాని మోదీ పర్యటన

**- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిజెపి డ్యామెజ్‌ను కంట్రోల్ చేసుకునేందుకే ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన చేస్తున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నివాసంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 22, 2017న ముఖ్యమంత్రి కేసీఆర్ కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు 3500 కోట్లు 30 వేల ఉద్యోగాలని చెప్పి పనులు ప్రారంభించారని కూడా ప్రభుత్వం ప్రకటించింది. ప్రధానమంత్రి మోడీ నడుస్తున్న టెక్స్‌టైల్ పార్క్‌నే శంకుస్తాపన చేస్తున్నారా, కొత్తగా మంజూరు చేసిన దానికి చేస్తున్నారా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం స్థలం సేకరించలేదని చెప్పారు. ఇప్పుడు ప్రధాని మోదీ విభజన హామీలు నెరవేరుస్తున్నారని చెబుతూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నారని ప్రచారం చేయడం ఇందులో ఎంతవరకు నిజం అన్నారు. అసలు వేస్తుంది రైల్వే కోచ్ ఫ్యాక్టరీనా.. వ్యాగన్ వాషింగ్ ఫ్యాక్టరీనా ప్రజలకు కేంద్రమంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ప్రధాన మంత్రి స్పష్టతనివ్వాలన్నారు. సిరిసిల్లకు టెక్స్‌టైల్ పార్కు ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోని కేంద్రం ఇప్పుడు ప్రారంభించిన చోట ఎందుకు ప్రారంభిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి ఎన్నిసార్లు చెప్పినా ఆయనకు కనబడకపోగా వినిపించలేదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌గా తాను ఉన్న సమయంలో 2014లోనే జాతీయ రహదారికి వరంగల్ నుండి జగిత్యాలకు అనుమతులు తీసుకువచ్చామని, రహదారి కోసం ఇప్పటికే 40 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. అప్పటి పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ అలైన్మెంట్ మార్చారని బండి సంజయ్‌కు పలుమార్లు నేతలు చెప్పారని, వినోద్ కుమార్ తన సొంత మెడికల్ కాలేజీ ప్రయోజనాల కోసం అలైన్మెంట్ మార్చారని విమర్శించారు. బండి సంజయ్ ఎందుకు దీనిపై మాట్లాడలేదన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి కిషన్‌రెడ్డి మా అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ పోటీ చేస్తే శ్రీనివాస్ యాదవ్ కొడుకును బరిలో నింపారు. ఒకే సామాజిక వర్గంలో ఓట్లు చీల్చి కిషన్‌రెడ్డికి మేలు చేసే విధంగా బిఆర్‌ఎస్ ప్రయత్నించిందని ఆరోపించారు. నిజామాబాద్‌లో బండి సంజయ్ కవితలు అన్నా చెల్లెళ్ల మాదిరిగా పలకరించుకోవడం చర్చ జరిగిన విషయం తెలిసిందేనన్నారు. 9 ఏళ్ల కేంద్ర పరిపాలన రాష్ట్రానికి ఇచ్చింది ఏమిటని ప్రజాస్వామ్య దేశంలో నిధులు మా వంటే మావని కొట్టాడుకున్న తీరు రాష్ట్రంలోనే చూసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యువతను అప్రమత్తం చేసే విధంగా చేస్తున్న పోరాటయాత్ర ద్వారా యువత మేలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత కమిటీ సభ్యులకు, పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని క్యాంప్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాధితులకు నష్టపరిహారం చెల్లింపులపై చర్చించారు. జిల్లాలో 97 కేసులకు ప్రభుత్వం 70లక్షల 95వేల పరిహారం మంజూరు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 56 మంది బాధితులకు 35లక్షల పరిహారం అందించామని, మిగిలిన 33లక్షల 95వేల పరిహారం పెండింగ్‌లో ఉందని తెలిపారు. సమావేశం అనంతరం విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దపల్లి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలోని పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ భద్రత పరికరాలను కల్పించి, కార్మికులతో పనులు చేయించే విధంగా చూడాలని, రామగుండం సోషల్ వెల్ఫేర్ గురుకుల రెసిడెన్షియల్ కాలేజీ నుంచి ఎస్టీ కాలనీ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈసమావేశంలో ఆర్డీఓ కె.వీరబ్రహ్మాచారి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నాగలేశ్వర్, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ సతీష్, కరీంనగర్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్‌కుమార్, జిల్లా షెడ్యూల్ తెగల అధికారి కార్యాలయ సభ్యుడు దివాకర్ రావు, కమిటీ సభ్యులు సూర వెంకటేశం, మధునయ్య, రాజ్‌కుమార్, సాయిరాం నాయక్, ఎస్‌జిఓలు రాజయ్య, కె.రాజగోపాల్, సెక్షన్ అధికారి డిటి.ప్రవీన్, ఎఎస్‌డబ్ల్యూఓ సిబ్బంది ఉన్నారు.



# కెప్టెన్ సాబ్‌ను.. కలిసిన కౌశిక్‌రెడ్డి

**- దిశ నిర్దేశం చేసిన కెప్టెన్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూరంలో మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్‌ఎస్ సీనియర్ నేత కెప్టెన్ వి లక్ష్మీకాంతారావును మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ రాజకీయాలపై కెప్టెన్ లక్ష్మీకాంతారావు కౌశిక్‌రెడ్డిలు చర్చించినట్లు తెలిసింది. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలతో ముందుకు సాగాలని కెప్టెన్ సూచించినట్లు తెలియవచ్చింది. ఎక్కడ రాజకీయాలలో పంతాలకు, పట్టింపులకు తావు ఇవ్వద్దని, పార్టీ బలోపేతం చేసేందుకే కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కెప్టెన్ సూచించినట్లు తెలిసింది. ప్రభుత్వం నుండి ప్రతి కుటుంబం ఎదో ఒక పథకంలో లబ్దిపొందిందిన లబ్దిదారులందరిని కలిసి వారి ఆశీస్సులు తీసుకోవాలని కెప్టెన్ లక్ష్మీకాంతారావు కౌశిక్‌రెడ్డికి దిశ నిర్దేశం చేసినట్లు తెలిసింది. బిఆర్‌ఎస్ పార్టీ కౌశిక్‌కు సంపూర్ణంగా అండగా ఉంటుందని, తన ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని కెప్టెన్ సాబ్ కౌశిక్‌ను ఆశీర్వదించినట్లు తెలిసింది. కౌశిక్‌రెడ్డి కెప్టెన్ లక్ష్మీకాంతారావు కలవడం స్థానిక రాజకీయ వర్గాలలో చర్చానీయాంశంగా మారింది.



# దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు

**- దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి**

**- అనుమానిత వ్యక్తుల కదలికపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో చోటుచేసుకుంటున్న దొంగతనాలపై పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలో జరుగుతున్న దొంగతనాల నివారణ గురించి డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ సమాజంలోని పౌరులందరికీ తమ యొక్క ఆస్తిపాస్తులు సురక్షితం అనే భరోసా కల్పిస్తూ అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎల్లవేళలా నిఘా వ్యవస్థను పకడ్బంధీగా అమలు పరుస్తూ విధులు పక్కగా నిర్వహించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు ఛేదన, గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేధించాలని సూచించారు. నేరస్తుల వారీగా ఆల్బమ్ తయారు చేయాలని సూచించారు. బస్టాండ్లో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు నిఘా ఉంచాలని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి దొంగతనాలు చేసిన నేరస్తుల యొక్క బయోడేటా తయారుచేసి వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకొని ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ దొంగతనం జరిగినా నేరస్థలాన్ని సందర్శించాలని దాని ద్వారా నేరం ఎలా చేశారు. ఎవరు చేశారని తెలుసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఉన్న అధికారులకు, సిబ్బందికి ఏ ఇన్ఫర్మేషన్ వచ్చిన అందరితో షేర్ చేసుకొని విధులు నిర్వహిం చినప్పుడు రాణించగలుగుతారు అని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. పోలీస్ శాఖ వారు సూచించిన సూచనలను పాటించి దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

# ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం రూ.3.12 కోట్లు నిధులు మంజూరు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి పట్టణంలోని పలు అభివృద్ధి పనుల కోసం రూ.3.12 కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం ఫోన్ ద్వారా మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో 35 పనులను చేపట్టేందుకు స్పెషల్ డెవలప్మెంట్ గ్రాండ్ కింద ఇట్టి నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో చౌరస్తాల వద్ద కూడళ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజి, మిషన్ భగీరథ పైపుల నిర్మాణాలతో పాటు తదితర అభివృద్ధి పనుల కోసం వీటిని వినియోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ధర్మపురి క్షేత్రాన్ని సుందరీకరణంగా తీర్చిదిద్దామని తెలిపారు.

# సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన జిఎం ఆర్‌అండ్‌డి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను జిఎం ఆర్‌అండ్‌డి ఎస్‌డి సుభానీ ఏరియా జిఎం ఎ.మనోహర్‌తో కలిసి శుక్రవారం సందర్శించారు. వకీలుపల్లి గనిలో అధికారులతో సమావేశం అయ్యారు. వకీలుపల్లి గని పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించి, 4వ సీమ్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కంటిన్యూస్ మైనర్ ప్లాన్ 2 అనుమతులు, శాస్త్రీయ విధానం, ప్రణాళికలు తదితర విషయాలపై చర్చించారు. ఉత్పత్తి లక్ష్యాలను, రక్షణ సూత్రాలను పాటిస్తూ గనిలో ఒక చిన్న ప్రమాదం జరగకుండా బొగ్గు ఉత్పత్తి సాధించే విధఢంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం ఆర్‌అండ్‌డి కట్ట శ్రీధర్, సర్వే అధికారి రహమత్ అలీ తదితరులున్నారు.

